ప్రజాశక్తి

మంగళవారం 24 జనవరి 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

ట్రాక్టర్ల ర్యాలీని

జయప్రదం చేయండి

- రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య

మాట్లాడుతున్న వి.కృష్ణయ్య

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ ఈ నెల 26న జరిగే ట్రాక్టర్ల నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య పిలుపునిచ్చారు. రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశంలో గాలి వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వి.కృష్ణయ్య మాట్లాడుతూ గతంలో సంవత్సరం పాటు జరిగిన రైతు పోరాటం విరామం సందర్భంగా మోడీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26న దేశవ్యాప్తంగా ట్రాక్టర్ల ర్యాలీ జరుగుతుందని, రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పండించిన పంటలకు కనీస మద్దతు ధరలను చట్టబద్ధత చేయాలని, రుణ విమోచన చట్టం తేవాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, సమగ్ర సంటల బీమా పథకాన్ని అమలు చేయాలన్నారు. విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించడాన్ని ఆపాలన్నారు. లఖింపూర్ ఖేరీ ఘటనకు బాధ్యులైన మంత్రి కుమారుడుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26న ట్రాక్టర్ల ర్యాలీ జరుగుతుందన్నారు. ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ మాండూస్ తుఫాన్ కారణంగా దెబ్బతిన్న రైతులకు న్యాయం చేయాలన్నారు. గత నెల రోజులకు పైగా పొగాకు రైతులు, ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోకపోవటం దుర్మార్గమన్నారు. 26వ తేదీ ర్యాలీలో పొగాకు సమస్యలపై డిమాండ్ చేస్తామన్నారు. సమావేశంలో రైతు సంఘం ఉపాధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు, ఎస్కె మబాబు, అబ్బూరి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులు జుజ్జూరి జయంతిబాబు, పరిటాల ఏడుకొండలు, నాయకులు కనపర్తి సుబ్బారావు, తిరుపతి రెడ్డి, కె.శ్రీనివాస రెడ్డి, కొల్లూరి వెంకటేశ్వర్లు, కరిచేటి హనుమంతరావు, వేజండ్ల శింగయ్య, సంధు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'రియల్' అక్రమాలు.!

- కనిగిరి, దర్శి పట్టణాల్లో అడ్డగోలుగా వెంచర్లు
- ఎమ్మెల్యేలకు అనుకూలంగా ఉంటే ఓకే.. లేకుంటే కష్టమే..
- అనుమతులు లేకుండా వెంచర్లు వేసి జనానికి అంటగడుతోన్న వైనం



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

నాలుగేళ్ల నుంచి ఉసూరుమంటున్న రియల్ఎస్టేట్ వ్యాపారాన్ని మళ్లీ ఏదో రకంగా ముందుకు తెస్తున్నారు. రాజధాని సందిగ్ధంతో అంతా ఆగిపోయింది. ఎక్కడి నిర్మాణాలు అక్కడే ఆగాయి. ఇటీవల కాలం వరకూ ఇళ్ల మధ్యలోనే సాగిన ప్లాట్ల అమ్మకాలు, కొనుగోళ్లు ఇప్పుడు వెంచర్లకు విస్తరించాయి. పలు చోట్ల కొత్తగా వెంచర్లు వేస్తున్నారు. కొన్ని కంపెనీలు మాత్రం అన్ని రకాల అనుమతులూ తీసుకుని వెంచర్లు వేస్తుండగా.. పాలకపక్ష నేతలు మాత్రం ఐదారు ఎకరాలు కొనుగోలు చేసి వెంచర్లు వేస్తున్నారు. అనుమతులు లేకుండా వేసి తామున్నామనే భరోసాతో మధ్యతరగతి జనానికి అంటగడుతున్నారు.

ఇలాంటివి ఇప్పుడు జిల్లాలో అనేక చోట్ల పెరిగిపోతున్నాయి. అనుమతి లేనివే ఎక్కువగా ఉన్నాయి. పాలపక్షనేతలు కావడంతో అధికారులు కూడా చూసీ చూడనట్లుగా ఉండిపోతున్నారు. ఫిర్యాదులు అందినచోట్ల మాత్రం దాడులు చేస్తున్నారు. వాటిపై చర్యలు తీసుకుంటున్నారు. పాత వెంచర్ల పేరుతో ఒంగోలు పట్టణంలోనూ ఇలాంటివి ఉన్నాయి. నగరం శివార్లలో కొద్దిపాటి అనుమతులు తీసుకుని ప్లాట్లు వేశారు. వీటిని ఏదో రకంగా అమ్మకాలు చేస్తున్నారు. దర్శి, కనిగిరి పట్టణాల్లో రాజకీయ వైరంతో బయటపడ్డాయి. కనిగిరి, పామూరు పట్టణాల్లో అక్రమంగా వేసిన వెంచర్లను రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. వీటిని వైసిపి నేతలే వేశారు. అయితే ఇక్కడ రాజకీయంగా ఎమ్మెల్యేకు, అసమ్మతి నేతలకు మధ్య వైరాలు కొనసాగుతున్నాయి. ఎమ్మెల్యే తనకు వ్యతిరేకంగా ఉన్న నేతల వెంచర్లపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లకు ఆదేశాలు ఇచ్చారనే చర్చ సాగుతోంది. ఇటీవలే కనిగిరిలో అనుమతి లేని వెంచర్లను తొలగించారు. రాళ్లు కూడా పీకేయించారు. పామూరులోనూ ఇదే జరుగుతోంది. ఈ ప్రక్రియ చేపట్టాక కొందరు ఎమ్మెల్యేకు అనుకూలంగా మారారని సమాచారం. ఆయనకు వ్యతిరేకంగా మారితే ప్లాట్లకు ఎసరు వస్తుందనే భయంతోనే సద్దుమణిగారు. ఇలా రాజీలు పడటంతో అక్కడ మళ్లీ అక్రమంగా వేసిన వెంచర్లు కూడా సక్రమంగా మారిపోయాయనే చర్చ సాగుతోంది. దర్శిలోనూ వెంచర్లు జోరుగా వేస్తున్నారు. పొదిలిలో రియల్ఎస్టేట్ వ్యాపారం పెద్దగా విస్తరించలేదు. కారణం నీటి సమస్య ఉంది. దర్శిలో సాగర్ జలాలు బాగా ఉన్నాయి. ఇక్కడ ఇటీవల కాలంలో పట్టణం బాగా పెరిగింది. చుట్టూ మధ్యతరగతి కాలనీలు పెరిగాయి. దీంతో ఇక్కడ వెంచర్లు పెరిగాయి. ఇటీవల 40కిపైగా వెంచర్లు వేశారని సమాచారం. అనుమతి ఉన్నవి కేవలం 11 మాత్రమేనంటున్నారు. అనుమతి లేనివి 28 వెంచర్లు వరకూ ఉన్నాయంటున్నారు. ఇక్కడా రాజకీయంగా తేడాలున్నాయి. నగర పంచాయతీ తెలుగుదేశం పార్టీ ఆధీనంలో ఉంది. ఎమ్మెల్యేకు, ▶ 2లో

మాట్లాడుతున్న బాలినేని శ్రీనివాసరెడ్డి

మన పార్టీగా భావించాలి

వైసిపి నాయకులకు బాలినేని శ్రీనివాసరెడ్డి సూచన ▶ 8లో

వైసిపి చీరాల అభ్యర్థిగా వెంకటేష్

- ఊహాగానాలకు తెరదించిన వైసిపి అధిష్టానం
- చీరాల నుండి కరణం వెంకటేష్‌ను గెలిపించుకోవాలి
- దిశానిర్దేశం చేసిన రీజనల్ కోఆర్డినేటర్ బీద మస్తాన్‌రావు

మాట్లాడుతున్న బీద మస్తాన్‌రావు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రానున్న ఎన్నికల్లో చీరాల నియోజకవర్గం నుంచి వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కరణం వెంకటేష్‌ను గెలిపించుకోవాలని ఆ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ బీద మస్తాన్‌రావు పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రామాపురంలోని ఓ ప్రైవేట్ రిసార్ట్స్‌లో సోమవారం వైసిపి కార్యకర్తల విస్తతస్థాయి సమావేశం జరిగింది. చీరాల నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, పట్టణ వార్డుల నుంచి వైసిపి నేతలు, ముఖ్య కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. గత కొంతకాలంగా సామాజిక మాధ్యమాల్లో, మీడియాలో చీరాల, అద్దంకి నియోజకవర్గాల నుంచి వైసిపి అభ్యర్థుల మార్పు ఉంటుందని ప్రచారం జరుగుతూ వచ్చింది. ఇంతగా ప్రచారం జరుగుతున్నా వైసిపి అధిష్టానం చీరాల, అద్దంకి వైసిపి అభ్యర్థుల ఎంపికపై తమ కార్యకర్తలకు స్పష్టత ఇవ్వని కారణంగా పలు ఊహాగానాలు చక్కర్లు కొడుతూ వచ్చాయి. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్టానం చీరాల అభ్యర్థి విషయమై ఊహాగానాలకు తెరదించుతూ సమావేశం ఏర్పాటు చేసి..స్పష్టత ఇచ్చారు. చీరాల నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జిగా ఉన్న కరణం వెంకటేష్ రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తారని, ▶ 2లో

గణతంత్ర దినోత్సవ వేడుకలు

చరిత్రలో నిలిచిపోవాలి

- కలెక్టర్ విజయకృష్ణన్

మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని బాపట్ల కలెక్టర్ కె.విజయకష్ణన్ అధికారులను ఆదేశించారు. చరిత్రలో నిలిచిపోయేలా, అంబరాన్నంటేలా గణతంత్ర వేడుకలు జరపాలన్నారు. గణతంత్ర దినోత్సవంపై జిల్లా అధికారులతో స్థానిక స్పందన సమావేశ మందిరంలో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాగా ఏర్పడిన బాపట్లలో తొలిసారిగా వేడుకలు నిర్వహించడం అధికారులు అదష్టంగా భావించాలని కలెక్టర్ చెప్పారు. గణతంత్ర దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించాలన్నారు. పోలీసు కవాతు మైదానాన్ని సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. ఎలాంటి అవాంతరాలు జరుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ప్రగతిని చాటిచెప్పేలా శకటాల ప్రదర్శన ఉండాలని ఆదేశించారు. ఆయా శాఖలు ఏర్పాటు చేసే శకటాలు బాపట్ల పట్టణమంతా పర్యటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేలా స్టాల్స్ ప్రదర్శన ఉండాలన్నారు. జాతీయభావాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడమే ముఖ్యమన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండుగగా నిర్వహించాలన్నారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు, డి.ఆర్.ఓ. కె.లక్ష్మీశివజ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ డ్రైవర్ల విరాళం

క్షయ వ్యాధిగ్రస్తులకు కలెక్టరేట్ డ్రైవర్లు విరాళాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. కలెక్టర్ కె.విజయకష్ణన్ చేతులమీదుగా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి విజయమ్మకు డ్రైవర్లు సోమవారం తమ విరాళాలను అందజేశారు. తక్కువ వేతనాలు పొందే డ్రైవర్లు విరాళాలతో తమ ఉదారతను చాటుకున్నారని కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు, డి.ఆర్.ఓ. కె.లక్ష్మీ శివజ్యోతి, ఆర్.డి.ఓ. జి.రవీందర్, జిల్లా కలెక్టర్ కారు డ్రైవర్ వెంకట్, జె.సి. కారు డ్రైవర్ అభి, బాపట్ల, చీరాల ఆర్.డి.ఓ. కార్ల డ్రైవర్లు కోటి రెడ్డి, రాజు పాల్గొన్నారు.

తహశీల్దారుకు వినతి

భట్టిప్రోలు : కృష్ణా నదిలో మేటవేసిన లంక భూములు పశువులను మేపుకోవటానికి అడ్డుగా ఉన్న పిచ్చి కంప తొలగించిన వారికి అధికారులు నోటీసులు జారీ చేయడం సరికాదని ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొల్లూరు మండలం చింతర్లాంక, పెదలంక గ్రామాలలో దళితులు ఇటీవల నదిలో పిచ్చి కంపను తొలగించినట్లు తెలిపారు. అయితే పోలీసులు వారికి నోటీసు ఇచ్చి తహశీల్దారు ఆదేశాల మేరకు ఇచ్చినట్లు తెలిపారన్నారు. పశువులకు మేత దొరకక లంకలో మేపుకొనేందుకు పిచ్చి కంపను తొలగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోడేటి సురేష్, టి.కృష్ణమోహన్, సోమయ్య, సుధాకర్, సంసోను, సుబ్బారావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే

ఇంకొల్లు రూరల్ : ఆర్అండ్ బి శాఖ పరిధిలోని తిమ్మసముద్రం నుంచి వేటపాలెం వరకూ రహదారి గుంతలమయంగా మారింది. గుంతలకు మరమ్మతులు చేపట్టి రహదారిని అభివృద్ధి చేయించాలని మండల ప్రయాణికుల సంఘం అధ్యక్షుడు అన్నంభొట్ల మోహనకృష్ణ చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తిని కోరారు. అదేవిధంగా వేటపాలెం వద్ద 3 వ రైల్వే లైను పూర్తవుతున్న తరుణంలో ట్రాఫిక్ పెరుగుతుందని చీరాల నుంచి ఇంకొల్లు, తిమ్మ సముద్రం, సంతరావూరు, అద్దంకి ప్రాంతాలకు వచ్చే ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. వేటపాలెం 237 రైల్వే గేట్ వద్ద ఫ్లైఓవర్ వద్ద బ్రిడ్జి నిర్మిస్తే సమస్య పరిష్కార మవుతుందన్నారు. ఇంకొల్లులో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఆర్‌టిసి గ్యారేజీ నిర్మాణం గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

సమస్యలు విన్నవిస్తున్న మోహన్‌కృష్ణ

ప్రత్యేక పూజలు

రేపల్లె : రేపల్లె వేంచేసియున్న శ్రీవాసవీ మాత ఆలయంలో ఆర్యవైశ్య మహిళా సంఘ ఆధ్వర్యంలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో 102 కలశాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

డాక్యుమెంట్ పోయినది

ప్రకాశంజిల్లా తర్లుపాడు మండలం గంగోపల్లి గ్రామానికి చెందిన ఊడిగ వెలుగొండమ్మ భర్త చినవెంకటేశ్వర్లుకు విజయవాడలోని సుందరయ్య నగర్‌లో సర్వేనం 42,43భి,47 పిలోగల 72 స్క్వాయర్‌యాడ్‌ల స్థలం కు సంభందించిన నెంగల 3866/2004 డాక్యుమెంట్ వారు కనిగిరి పట్టణంలోని వారియొక్క భందువుల ఇంటికి ఆటోలో వెళ్లుండగా పోయినది. ఎవరికైనా దొరికినవారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఊడిగ వెలుగొండమ్మ, భర్త చినవెంకటేశ్వర్లు
డోర్‌నెం 5-48బి,గంగోపల్లి గ్రామం,
లక్ష్మక్కపల్లి రెవిన్యూవిలేజ్
తర్లుపాడు మండలం -ప్రకాశం జిల్లా
సెల్ నెం : 9553453859

నోటీసు

మహారాజశ్రీ మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. 307/2020

చిమట బ్రహ్మయ్య ......వాది
వర్సెస్
పడిదపు చిన్న వెంకటసుబ్బయ్య .... ప్రతివాదిట,
పడిదపు చిన్న వెంకటసుబ్బయ్య
తండ్రి: వీరయ్య, 51 సం॥, వ్యాపారి అండ్ కూలి
నివాసం: నరసాయిపాలెం గ్రామం,
యర్రగొండపాలెం మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబరు దావాలోని వాది ప్రామిసరి నోటు బాకీ రాబట్టకొను నిమిత్తం దావా దాఖలు చేయగా, ఈ విషయమునకై నీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపిననూ తీసుకోనందున కోర్టు వారు ఉత్తర్వుల మేరకు పత్రికా ముఖంగా తెలియజేయడమైనది. పై దావాలో వాయిదా తేదీ: 02-02-2023న ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా గానీ, లాయరు ద్వారా గానీ పై కోర్టు ఎదుట హాజరై నీకేమైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవలసినది. లేని యెడల పై నెంబరు దావాలో నీ పరోక్షమందు తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా: **02-02-2023**
శ్రీ రామావత్ చిన్న సైదులునాయక్
న్యాయవాది, మార్కాపురం

బిల్లులు మంజూరు చేయాలని ఎంపిడిఒకు వినతి

పామూరు : ఉపాధి హామీ పథకం ద్వారా మండల పరిధిలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామంలో నిర్మించిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రానికి సంబంధించిన బిల్లులు నేటికీ చెల్లించలేదని, వెంటనే మంజూరు చేయాలని కోరుతూ కనిగిరి ఎఎంసి మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఎంపిడిఒకు సోమవారం వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు కోడిగుడ్లపాడు పంచాయతీలో 2018-19 ఆర్థిక సంవత్సరంలో సర్పంచి తీర్మానం మేరకు చెత్త నుంచి సంపద కేంద్రాన్ని ఉపాధి హామీ నిధులతో నిర్మించినట్లు తెలిపారు. అయితే ఇప్పటికీ బిల్లులు మంజూరు కాలేదని తెలిపారు. బిల్లు గురించి అధికారులను అడిగితే నిధులు విడుదల కాలేదని నిర్లక్ష్య సమాధానం చెబుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బిల్లులు మంజూరు చేయాలని ఆయన కోరారు.

'రియల్' అక్రమాలు..!

(మొదటిపేజీ తరువాయి)

స్థానిక పాలకవర్గానికీ మధ్య రాజకీయ వైరం ఉన్నట్లే. దీంతో ఇక్కడ అనుమతి లేని వెంచర్లపై చర్యలు మొదలయ్యాయి. ఏ మేరకు అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకుంటారనేదీ చూడాలి. పొలాల్లో సిమెంట్లు రోడ్లు, తారురోడ్లు, ఎర్రమట్టిరోడ్లు వేసి అందంగా తయారుచేస్తున్నారు. అనుమతులు అన్నీ ఉన్నాయని చెప్పి అంటగడుతున్నారు. వీటితోనే మళ్లీ రియల్‌ఎస్టేట్ వ్యాపారాన్ని ఊపుతెచ్చేందుకు పావులు కదుపుతున్నారు. మళ్లీ ధరలు పెరుగాయనే ప్రచారాలు కూడా తీవ్రంగా చేస్తున్నారు. అవసరం లేకుండా ఇప్పుడు ఎవరూ ప్లాట్లు కొనే పరిస్థితి లేదు. ఎందుకంటే మరోవైపు ఆర్థిక మాంద్యం కూడా వెంటాడుతోంది. అమెరికా వంటి దేశాల్లో ఉద్యోగాలు చేస్తున్న వారి నుంచి కూడా ఏమీ ఇక్కడకు రావడం లేదు. దీంతో రియల్‌ఎస్టేట్ వ్యాపారం నిస్తేజంగానే ఉంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో మధ్యతరగతి, సామాన్య ప్రజానీకం ఎక్కడైనా ప్లాట్లు కొనాలనే ఆలోచన ఉంటే అన్ని రకాలుగా పరిశీలన చేశాకే నిర్ణయం తీసుకుంటే మంచిది.

వైసిపి చీరాల అభ్యర్థిగా వెంకటేష్

(మొదటిపేజీ తరువాయి)

నాయకులందరూ కలిసికట్టుగా పనిచేస్తూ.. చీరాల నియోజకవర్గంలో వైసిపి జెండాను ఎగరవేసే లక్ష్యంతో కృషి చేయాలని చెప్పారు. వర్గాలు అంటూ ఏమీ లేకుండా 'వైసిపి కుటుంబం.. జగనన్న వర్గం' అన్నట్లుగా పనిచేయాలని చెప్పారు. సమావేశంలో పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్ భూమన కరుణాకర్‌రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, చీరాల నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్, ఎమ్మెల్సీ పోతుల సునీత, మాజీ ఎంపి చిమటా సాంబు తదితరులు పాల్గొన్నారు.

భూములు అమ్ముకోలేదు..

కూకట్లపల్లి దళితులు

ప్రజాశక్తి-బల్లికురవ

ప్రభుత్వం తమకు ఇచ్చిన అసైన్మెంట్ భూములను ఎవరికీ అమ్ముకోలేదని, దానం కూడా చేయలేదని కూకట్లపల్లి దళితులు తెలిపారు. సోమవారం డిప్యూటీ తహశీల్దారు రవికుమార్‌కు సమాధాన పత్రం అందజేశారు. మండలంలోని కూకట్లపల్లి దళితుల అసైన్మెంట్ భూముల అన్యాక్రాంతంపై తహశీల్దారు సీతారత్నం విచారణ జరిపి అసైన్మెంట్ దారులకు, ఆక్రమితదారులకు ఫారం-1, ఫారం-2 నోటీసులను అందజేశారు. వీటికి సమాధానంగా దళితులు తాము ఎవరికీ అమ్మలేదని, దానంగా ఇవ్వలేదని, కొంతమంది పెత్తందారులు అక్రమంగా ఆక్రమించు కున్నారని తమ భూమి తమకే ఇప్పించాలని కోరుతూ అధికారులకు సమాధాన పత్రాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తంగిరాల వెంకటేశ్వర్లు భూ పోరాట కమిటీ సభ్యులు వేల్పుల ఏబు, తంగిరాల సామేలు, వేల్పుల లక్ష్మీకోటేశ్వరరావు, పొట్లూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ తహశీల్దారుకు పత్రాలు అందజేస్తున్న దళితులు

IN THE COURT OF THE HONOURABLE M.A.C.T. (PRL. DISTRICT JUDGE) AT NIZAMABAD
O.P.No.214 of 2019

Between:
Smt.Dandla Priyanka and others. ...Petitioner's
And
Mohd. Yehya Khan and another. ...Respondent's
To
THE RESPONDENT NO.4:-
B.RAMANA SINGH
S/O SUBHAN @ SUBHAN SINGH,
AGED 43 YEARS OLD,
DRIVER OF LORRY NO.AP-07-TH-6198
R/O H.NO:-1-203-A-9-A, WORD NO.1,
RAMAKRISHNA COLONY,
MARKAPUR, PRAKASHAM DIST.

Whereas the above named petitioner has filed the above claim petition for grant of compensation U/s 166 of MV Act. Several times notices sent to you were returned un-served.Take notice that the above case is posted on 09-02-2023 at 10.30 a.m. for your appearance. You are hereby required to attend before the Hon'ble court on the aforesaid date and time either in person or through a pleader, failing which the matter will be settled in your absence.

//By order of the court//
AZAR KISHAN RAO
ADVOCATE,
NIZAMABAD

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
O.S.No.137 / 2016

కల్లు చిన్నపరెడ్డి మరియు ఇతరులు - వాదులు
Vs
కల్లు చిర్రారెడ్డి మరియు ఇతరులు - ప్రతివాదులు

నోటీసు

To,
D8. **మేడం కుమారి,** W/o పిచ్చిరెడ్డి, పసుపుగల్లు గ్రామం, ముండ్లమూరు మండలం,ప్రకాశం జిల్లా.

పై నెంబరున వాదులు మీమీద దావా పరిహారములకు డిక్రీ కోరుచూ దావా దాఖలు చేసినందుకు మీకు దావా సమను నిమిత్తం **తేది. 31-01-2023** కి వాయిదా వేసియున్నారు. వాయిదా రోజు ఉదయం **గం॥ 10-30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 31-1-2023
కందుకూరు

వై. సాంబశివరావు
వాదులతరపు అడ్వకేట్
కందుకూరు

డ్రాఫ్ట్ నోటిఫికేషన్
ఒంగోలు నగరపాలక సంస్థ

ఆర్.ఒ.సి.నెం:2562/2022/F2 **తేది.21.01.2023**

ఆంధ్రప్రదేశ్ గెజిట్ ప్రచురణ నెం.1435,G 1137, అమరావతి, సోమవారము అక్టోబర్ 31 2022 మరియు పర్యావరణ (రక్షణ) చట్టం, 1986 w.e.f, క్రింద రాష్ట్రంలో ప్లాస్టిక్ ఫ్లెక్సి బ్యానర్ లపై నిషేదం.01.11.2022, G.O.Ms.No.65, పర్యావరణం, అడవులు, సైన్స్ & టెక్నాలజీ (SEC.I) 22. సెప్టెంబర్, 2022 మరియు G.O.Ms.No.75 , అడవులు, సైన్స్ & టెక్నాలజీ (SEC.I) అక్టోబర్ 31 2022 అనుసరించి పర్యావరణ (రక్షణ) చట్టం, 1986 (కేంద్ర చట్టం 29 ఆఫ్ 1986) లోని సెక్షన్ 5 క్రింద అందించబడిన అధికారాల అమలులో, భారత ప్రభుత్వం, పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ S.O.152(E), ఫిబ్రవరి 10,1988 నాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 01.11.2022 నుండి రాష్ట్రంలో ప్లాస్టిక్ బ్యానర్లను నిషేధించాలని నిర్ణయించింది, దీని ద్వారా ఈ క్రిం ఆదేశాలను జారీ చేసింది.

1.రాష్ట్రంలో ప్లాస్టిక్ ఫ్లెక్సి, బ్యానర్ల నిషేధం:

ఎ) రాష్ట్రంలో ప్లాస్టిక్ ఫ్లెక్సీ మెటీరియల్ ఏవ్యక్తి తయారు చేయకూడదు మరియు దిగుమతి, రవాణా చేయకూడదు.
బి) ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలో ఏ వ్యక్తి ఎలాంటి ప్లాస్టిక్ బ్యానర్లు, ఫ్లెక్సీలను ముద్రించకూడదు, ఉపయోగించకూడదు, రవాణ మరియు దిగుమతి చేయకూడదు మరియు ప్రదర్శించకూడదు.

2. అమలు చేసే అధికారులు:

ఎ) ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ సెక్రటరి సంబంధిత యూనిట్ హెడ్, జోనల్ ఆఫీసర్, రీజినల్ ఆఫీసర్ ప్రాతినిధ్యం వహిస్తారు, వారి సంబంధిత అధికార పరిధిలో ప్లాస్టిక్ ఫ్లెక్సీ మెటీరియా తయారీ, దిగుమతి మరియు ప్లాస్టిక్ ఫ్లెక్సి బ్యానర్ ల ముద్రణపై నిషేధాన్ని అమలు చేయడానికి అమలు చేసే అధికారం ఉంటుంది.

బి) ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలో-ఆరోగ్య అధికారి (M.H.O),శానిటరి ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయం లోని శానిటరి మరియు ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీలతో సహా, మున్సిపల్ కమీషనరు వారు మరియు కమీషనరు ద్వారా అధికారం పొందిన అధికారులి మరియు సిబ్బంది సంబందిత పట్టణ పరిధిలోని అన్ని రకాల ఫ్లాస్టిక్ ఫ్లెక్సిలు, బ్యానర్ల వినియోగం, రవాణా, దిగుమతి మరియు ప్రదర్శన పై నిషేదాన్ని అమలు చేసే అధికారం కలిగి ఉంటారు.

3.పెనాల్టి విధించడం : పెనాల్టి అమలు చేసే ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు జరిమాన విధించడం మరియు వసూలు చేసే అకారం ఉంటుంది. చట్ట ఉల్లంఘన చేసిన వారికి చదరపు అడుగుకు రూ.100/- లు చొప్పున జరిమానా విధించి వసూలు చేయు అధికారము కలిగిఉంటారు.

4. నిషేదించబడిన ప్లాస్టిక్ ఫ్లెక్సిలు, బ్యానర్ల స్వాధీనం చేసుకోవడం: నిషేదిత ఫ్లాస్టిక్ బ్యానర్లను, ఫ్లెక్సిలు స్వాధీనం చేసుకునేందుకు మరియు చట్ట ఉల్లంఘన చేసిన వారి నుండి శాస్త్రీయముగా పారవేయడం కోసం పంపే ఖర్చు, అధికారికముగా సంబంధిత ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు ఉంటుంది.

5. చట్ట పరిధికి లోబడు ఉల్లంఘన చేసిన వారి పై పర్యావరణ (రక్షణ) చట్టం 1986 క్రింద ప్రాసిక్యూషన్ చేయబడతారు.

6. ఇతర విభాగాల పాత్ర :రెవెన్యూ, పోలీస్, రవాణా మరియు GST అధారిటి ఫ్లాస్టిక్ ఫ్లెక్సి, బ్యానర్ల నిషేదమును అమలు చేయడానికి అధికారము కలిగిఉంటారు. నగరపాలక ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, పైన తెలిపిన అధికారుల నుండి అవసరమును బట్టి పై చట్ట పరిధి లోబడి సహాయం పొందవచ్చును.

7. ప్రత్యామ్నాయాల కై బ్యానర్లు, ఫ్లెక్సిలకు మెటీరియల్ సరఫరా : అధారిటీస్ ఆఫ్ ఇండస్ట్రీస్ మరియు వాణిజ్య విభాగం వారి నుండి కాటన్ మెటీరియల్ సరఫరా కొరకు ఒంగోలు నగరపాలక సంస్థ అధారిటి వారు IEC మాధ్యమముల ద్వారా అవగాహన, సూచనలను సంబందిత దిగుమతిదారులకు, రవాణా దారులకు మరియు బ్యానర్స్, ఫ్లెక్సిలకు తయారిదారులకు మార్గదర్శకములను సూచించవలయును.

G.O.Ms.No.75, పర్యావరణం, అడవులు, సైన్స్ & టెక్నాలజీ (SEC) 31 అక్టోబర్, 2022 తేది.22.09.2022 నాటి G.O.Ms.No.65, పర్యావరణం, అడవులు, సైన్స్ & టెక్నాలజీ (SEC.I) శాఖలో జారీ చేసిన ఉత్తర్వులు అనుసరించి పాక్షికంగా సవరించడం ద్వారా ఫ్లాస్టిక్ ఫెక్సి బ్యానర్ లపై నిషేదం విధించే తేది ని పొడిగించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో 01.11.2022 కి బదులుగా 26.01.2023 నుండి అమలు చేయుటకు ఉత్తర్వులు జారీ చేసినారు.

ఒంగోలు నగరపాలక సంస్థచే జారి చేయబడిన నిషేదపు ఫ్లాస్టిక్ ఫెక్సి, బ్యానర్ ల డ్రాఫ్ట్ నోటిఫికేషన్ పై సూచనలను, అభ్యంతరములను తేది.31.01.2023 సాయంత్రం 5.00 గంటల లోపు ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయములో అందజేయవలయును.

కమీషనర్
ఒంగోలు నగరపాలక సంస్థ

అందరికీ ఆదర్శం సుభాష్ చంద్రబోస్

ప్రజాశక్తి-మార్కాపురం

నేతాజీ సుభాష్ చంద్రబోస్ అందరికీ ఆదర్శం కావాలని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మునగాల చంద్రశేఖరరెడ్డి తెలిపారు. సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో నేతాజీ విగ్రహానికి సోమవారం పూలమాల వేసి స్మరించుకున్నారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఏక్తా భారత్ ఫౌండేషన్ అధ్యక్షుడు రజనీకుమార్, కొండయ్య, నారాయణరెడ్డి, కాళంరాజు, వేణుగోపాల్, సమీఉల్లా, రంగనాథ్,వినోద్, ఆంజనేయులు, వీరారెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

వాసవీ విద్యానికేతన్‌లో...

స్థానిక వాసవీ విద్యానికేతన్‌లో నేతాజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రిన్సిపల్ అండ్ కరస్పాండెంట్ కె.రంగయ్య మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ లాంటి మహనీయుల త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ ఇన్‌ఛార్జి కె.రంజిత్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీసాయి బాలాజీ స్కూల్‌లో...

స్థానిక శ్రీసాయి బాలాజీ హైస్కూల్‌లో నేతాజీ సుభాస్ చంద్రబోస్ జయంతి నిర్వహించారు. ఆ పాఠశాల కరస్పాండెంట్ పి.ప్రకాశరావు ఈ సందర్భంగా నేతాజీ దేశం కోసం చేసిన త్యాగాలను వివరించారు. విద్యార్థులు సుభాష్ చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సయ్యద్ మస్తాన్‌వలి, ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

మద్దిపాడు : భారత దేశానికి స్వాతంత్రం తీసుకురావడంతో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఎనలేని కృషి చేసినట్లు మండల పరిధిలోని కొత్తపల్లి సొసైటీ చైర్మన్ జి. అయన్న తెలిపారు. చంద్రబోస్ జయంతి సందర్భంగా మండల పరిధిలోని పెదకొత్త పల్లిలో ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులార్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తుడు నరసంహారావు, దొడ్డవారప్పాడు మాజీ సర్పంచి గోరంట్ల చిరంజీవి, గోనుగుంట శ్రీను, బోయపాటి చిరంజీవి, బుసరపల్లి ఏడుకొండలు, నర్రా చిరంజీవి పాల్గొన్నారు.

చీరాలలో నివాళులర్పిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

ఇంకొల్లు రూరల్ : నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగుల చెరువు కట్టపై ఉన్న నేతాజీ విగ్రహానికి ఇంకొల్లు వాసవీక్లబ్ అధ్యక్షుడు చిన్న పూర్ణారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి బదరీ నారాయణ, కోశాధికారి నరసింహశెట్టి, అయ్యప్పస్వామి, సత్యనారాయణ, రామకృష్ణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

చీరాల : నేటి యువత సుభాష్ చంద్రబోస్ ధీరతత్వాన్ని అందిపుచ్చుకోవాలని ఎస్‌ఎఫ్ఐ నాయకులు కోరారు. ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఈపురుపాలెంలోని ఎస్.కె బ్రహ్మనాయుడు ఐటిఐ కళాశాలలో సుభాష్ చంద్రబోస్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు మనోజ్ కుమార్ , ఆర్య మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం మీరు రక్తాన్ని ధారబోయండి మీకు స్వాతంత్రాన్ని ఇస్తాను అనే స్ఫూర్తిదాయకమైన నినాదంతో పోరాటపటిమ చూపినటువంటి మహా వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శేషయ్య, విద్యార్థులు పాల్గొన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశానికి అందించిన సేవలు మరువలేనివి అని ఈపురిపాలెం ఎస్ఐ జనార్ధన్ తెలిపారు. నేతాజీ యువజన స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక నేతాజీ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ సేవకులు అవ్వారు బాలకష్ణమూర్తి, మండల నాయకులు బిట్ర శ్రీనివాసరావు, హై స్కూల్ హెచ్‌ఎం మొలబంటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : సుభాష్ చంద్ర బోస్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ లలితకుమారి,ఎంపిడిఒ చంద్రశేఖర్ బోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కె.పిచ్చయ్య శాస్త్రి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రేపల్లె : భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖా, నెహ్రూ యువ కేంద్ర గుంటూరు, అహ్మదీయ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో నిర్వహించిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి,ఎస్‌టి, బిసి మైనార్టీ సమైక్య అధ్యక్షుడు దారం సాంబశివరావు, ఎపిడబ్ల్యుజెఎస్ జాతీయ కార్యదర్శి ఆర్. శ్రీనివాసరావు , విశ్రాంత ఎస్ఐ చెన్ను నాగమల్లేశ్వరరావు గౌడ్, సయ్యద్ అక్బర్, కాలేజీ ప్రిన్సిపల్ సాజిద్ బాషా, కె.శ్రీనివాసరావు రవిబాబు, రిజ్వాన సుల్తానా పాల్గొన్నారు

బాపట్ల రూరల్ : అబ్దుల్ కలాం పౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్‌జిఒ హోం వద్ద నేతాజీ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ పఠాన్ రాజేష్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం సాయుధ పోరాటం ద్వారానే లభిస్తుందని ఆజాద్ హింద్ ఆర్మీని ఏర్పాటు చేసిన నేతాజీ గొప్ప దేశ భక్తి గల నాయకుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దోనేపూడి రవి, కర్రా కిషోర్, పీరా సాహెబ్, భాస్కరరావు, జనార్ధనరావు పాల్గొన్నారు

రెహమాన్‌పై పీడీ చట్టం : ఎస్‌పి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బాపట్లకు చెందిన షేక్ రెహమాన్‌పై పీడీ చట్టం ప్రయోగించి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించినట్లు ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకూ మొత్తం 16 మందిపై పీడీ చట్టాన్ని ప్రయోగించినట్లు ఆయన తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితులలోను ఉపేక్షించేది లేదన్నారు. బాపట్లలోని ఇస్లాం పేటలో నివాసముంటున్న షేక్ రెహమాన్ పై బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో రెండు హత్యాయత్నం, ఎస్‌సి,ఎస్‌టి, అట్రాసిటీ కేసు నమోదైనట్లు తెలిపారు. ఇతర పలు కేసులలో నిందితుడిగా ఉన్నటు తెలిపారు. బాపట్ల టౌన్ పోలీస్ స్టేషన్ లో రౌడీషీట్ నమోదై ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం, పోలీస్ శాఖ ఆదేశాలను పాటించకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ ప్రజాశాంతికి భంగం కలిగిస్తుండడంతో ఎస్‌పి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు పీడీ చట్టం ప్రతిపాదనలు సిద్ధం చేసి జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ విజయకష్ణన్ అనుమతితో షేక్ రెహమాన్‌పై పీడీ చట్టం అమలు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించినట్లు తెలిపారు.

మద్దిపాడులో 'గడపగడపకూ'

ప్రజాశక్తి-మద్దిపాడు

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే టిజెఆర్.సుధాకర్‌బాబు తెలిపారు. మద్దిపాడులోని వడ్డెర పాలెం, ఎస్‌సి కాలనీ, ముస్లిం కాలనీ, ఇందిరమ్మ కాలనీ, పడమరపాలెంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడపగడపకూ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వాకా అరుణ కోటిరెడ్డి, జడ్‌పిటిసి తేళ్ల భాగ్యలక్ష్మి పుల్లారావు, వైస్ ఎంపిపి మోరబోయిన విజయలక్ష్మి, పి.వెంకట్రావు, వైసిపి నాయకులు సంజీవరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

కిషోర బాలికలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి- మద్దిపాడు

కిషోర బాలికల నిత్యం అప్రమత్తంగా ఉండాలని మద్దిపాడు పిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్,డి. మానస తెలిపారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో మండల పరిధిలోని తెల్లబాడు గ్రామంలో ప్రజలకు నిర్ధారణ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం కిషోర బాలికలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మానస బాడ్ టచ్, గుడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం, జడ్‌పి ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో 104 వాహన వైద్యుడు డాక్టర్ వీరబాద్ర చారి, ఎంపిహెచ్‌ఎస్ నాగేశ్వరావు, పిహెచ్‌సి సిబ్బంది, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మహిళతో మాట్లాడుతున్న డాక్టర్ మానస

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- చీరాల

ప్రజలకు సకాలంలో సేవలను అందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చినట్లు ఎమ్మెల్యే కరణం బలరామ కష్ణమూర్తి తెలిపారు. చీరాల పురపాలక సంఘం పరిధిలోని 7, 2, గొల్లపాలెం వార్డు సచివాలయాలను ఎమ్మెల్యే సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడూ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిం చాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. వివిధ పనుల పత్రాలు, పనుల నిమిత్తం సచివాలయాకు వచ్చే విద్యార్థులు, ప్రజలను తిప్పుకోకుండా వారి సకాలంలో సేవలు అందిం చాలన్నారు. రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది ఎమ్మెల్యే పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఏసయ్య, కౌన్సిలర్లు , వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం బలరాం

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి- కురిచేడు

శాయన్న (ఫైల్)

ద్విచక్ర వాహనాన్ని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీ కొన్న ఘటనలో ఓ యువకుడు మృతిచెందాడు. ఈ ఘటన ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది.ఈ ప్రమాదంలో కురిచేడు గ్రామానికి కురిచేడు గ్రామానికి చెందిన కంభంపాటి శాయన్న మృతిచెందాడు. మృతుడు ద్విచక్ర వాహనంపై దర్శి వైపు వెళ్తుండగా దర్శి నుంచి హైదరాబాద్‌కి వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ ఢీకొంది. దీంతో శాయన్నకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108 వాహనంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. శాయన్నను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. శాయన్నకు7 నెలల క్రితం మరియమ్మతో వివాహం అయింది. ప్రస్తుతం మరియమ్మ గర్భిణి, వివాహమైన ఏడాదిలోపే భర్త రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో ఆమెను ఓదార్చడం ఎవరి తరం కాలేదు.

శాయన్న మృతికి సిఐటియు సంతాపం

కురిచేడు పంచాయతీ కార్యాలయంలో వాటర్ సప్లై కార్మికుడిగా చేస్తూ రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన శాయన్న మృతదేహాన్ని సిఐటియు నాయకులు సందర్శించి నివాళులర్పించారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిఐటియు మండల గౌరవాధ్యక్షులు సందు వెంకటేశ్వరం ావు, స్వచ్ఛభారత్ కార్మికుల సంఘం మండల నాయకులు గండి శ్రీను, అశోక్, గురవయ్య, షేక్ గౌసియా, యు. కొండమ్మ తదితరులు ఉన్నారు.

రూ.3లక్షల నగదు చోరీ

ప్రజాశక్తి- దొనకొండ

దొనకొండ బేతేలుపురానికి చెందిన బి.కరుణాకర్ ఇంటిలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు.బాధితుల కథనం ప్రకారం... కరుణాకర్ కుటుంబ సభ్యులు వారం రోజులగా ఇంట్లో లేరు. ఈ నేపథ్యంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి బీరువా పగల కొట్టి అందులో దాచిన రూ. 3 లక్షల నగదు, బంగారు ఆభరణాలను చోరీ చేశారు. బాధితుడు కరుణాకర్ ఫిర్యాదు మేరకు త్రిపురాంతకం సిఐ ఎం. రాంబాబు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఒంగోలు క్లూస్ టీమ్ ఎస్ఐ టి.శరత్‌బాబు ఆధ్వర్యంలో ఘటనా స్థలంలో వేలి ముద్రలు సేకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ సైదుబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జూదరులు అరెస్టు

చీరాల : చీరాల పట్టణంలోని నెహ్రూ కూరగాయల మార్కెట్‌లో పేకాడుతున్న 5గురు వ్యక్తులను వన్‌టౌన్ పోలీసులు సోమవారం అరెస్టు చేసి వారి వద్ద నుంచి 4సెల్ ఫోన్లు,రూ.10160 నగదును స్వాధీనం చేసుకున్నారు. వన్‌టౌన్ సిఐ మల్లిఖార్జునరావు ఆధ్వర్యంలో ఎస్ఐ చంద్రశేఖర్ పేకాట శిబిరంపై దాడులు నిర్వహించి ఐదుగురి వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేత

చీరాల : సేవా కార్యక్రమాలలో వాకర్స్ అసోసియేషన్ అన్నివేళలా ముందు ఉంటుందని చీరాల ఎన్‌ఆర్‌పిఎం ఉన్నత పాఠశాల వాకర్స్ ఆసోసియేషన్ సభ్యులు తెలిపారు. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకింగ్ మిత్రుడు షేక్ దరియాసాహెబ్ ఆర్థిక సాయంతో స్థానిక వైకుంఠపురంలోని చైతన్య మనోవికాస పునరావాస కేంద్రానికి 100 కిలో బియ్యం, నూనె ప్యాకెట్లు సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు తమ వంతు సాయంగా నిత్యవసర సరుకులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు అమరా వీరాంజనేయులు, పోలుదాసు రామకష్ణ. మలివేటి మురళీకష్ణ, సుభాషిణి, రమేష్, ప్రసాద్, తిరుపతిరావు, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలో వైసిపి పేటేరు ఇన్‌ఛార్జి కనపర్తి రవి కిరణ్

సిసిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-రేపల్లె

మండల పరిధిలోని పేటేరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణానికి సర్పంచి కనపర్తి వసుమతి రవికిరణ్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ రూ.12లక్షల అంచనా వ్యయంతో ఈ రోడ్డు నిర్మించనున్నట్లు తెలిపారు. త్వరలోనే గ్రామంలోని మిగతా రోడ్లకు కూడా నిధులు మంజూరు చేయించి గ్రామాభివద్ధికి కషి చేస్తామని తెలిపారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు చొరవతో ఈ నిధులు మంజూరైనట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సహకారం మహోన్నతమైనదన్నారు. వైసిపి పేటేరు ఇన్‌ఛార్జి కనపర్తి రవి కిరణ్ మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు రోడ్డు సమస్యను గుర్తించారన్నారు. 12వ వార్డులో సిసి రోడ్డు నిర్మించేందుకు రూ.12 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు మోపిదేవికి గ్రామస్తులు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ మల్లికార్జునరావు, పంచాయతీ కార్యదర్శి దాసరి పుష్పకుమారి మాజీ ఎంపిటిసి రావు ప్రభాకర్ రావు, డొక్కు శివమ్మ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

ఉద్యోగాలకు సిఇసి విద్యార్థులు ఎంపిక

చీరాల : చీరాల ఇంజినీరింగ్ కళాశాలలో బెంగళూరు కు చెందిన కోడ్ నెక్స్ సాఫ్ట్‌వేరే కంపెనీ ఆధ్వర్యంలోప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఎంపికల్లో ఐదుగురు విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రవికుమార్ మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ రంగానికి కేరాఫ్‌గా భారత దేశం అభివద్ధి చెందుతుందని తెలిపారు. కార్పోరేట్ రంగం విస్తరిస్తున్న నేపథ్యంలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఉద్యోగాలు సాధించేందుకు విద్యార్థులు పరిజ్ఞానం సాధించాలని సూచించారు.సాంకేతిక నైపుణ్యంతో పాటు నాయకత్వ లక్షణాలు భావవ్యక్తీకరణ వంటి అంశాలలో మెరుగైన ప్రతిభ చూపితే ఉద్యోగాలను సులభంగా దర్శించుకోవచ్చు అన్నారు. అనంతరం కంపెనీ హెచ్‌అర్ ప్రతినిధులు కె. నయన్, హర్ష ఆధ్వర్యంలో విద్యార్థులకు రాత పరీక్ష, సాంకేతిక నైపుణ్య పరీక్ష నిర్వహించారు. చివరగా ముఖా ముఖి నిర్వహించారు. అనంతరం ఐదుగురు విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ షేక్ బషీర, సిఎస్‌సి హెచ్‌ఒడి డాక్టర్ సౌజన్య, ప్లేస్ మెంట్ ఆఫీసర్ బాజీ షాహిద్ పాల్గొన్నారు.

పింఛన్లు అందజేత

ఇంకొల్లు రూరల్ : వాసవీ ఆలంబన (పింఛను) కార్యక్రమంలో భాగంగా వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య పేదలకు సోమవారం పింఛన్లు అందజేశారు. గ్రామానికి చెందిన నిరుపేద ఆర్యవైశ్యులకు ప్రతినెలా 5 మంది మహిళలకు ఏడాది పాటు నెలకు రూ. 200 చొప్పున పింఛను అందజేస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు చిన్ని పూర్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బదరీనారాయణ, అయ్యప్పస్వామి, కేశవరావు, శ్రీకాంత్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గోవా టు చీరాల

- ఏరులై పారుతున్న మద్యం
- విచ్చలవిడిగా మిలిటరీ క్యాంటీన్ మద్యం విక్రయాలు
- వీధివీధిలో బెల్ట్ షాపులు, సారా విక్రయ కేంద్రాలు
- మామూళ్ల మత్తులో సెబ్ అధికారులు

ప్రజాశక్తి-చీరాల

చీరాలలో అక్ర మద్యం ఏరులై పారుతోంది. మద్యం ప్రియులకు కిక్ తెప్పిస్తుంది. అక్రమార్కులు జేబులు నింపుతోంది. గోవా, తెలంగాణా, మిలటరీ, ఇతర రాష్ట్రాల నుంచి మద్యం దిగుమతి చేసుకొని చీరాల బైపాస్ రోడ్డులో జాతీయ రహదారి కేంద్రంగా చీకటి వ్యాపారం సాగుతోంది. డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలు సైతం విక్రయిస్తున్నారు. చీకటి వ్యాపారంతో యువత జీవితాలు నాశనం చేస్తున్నారు. ఈ వ్యాపారం ఎక్సైజ్ (సెబ్) అధికారులకు తెలియకుండా జరుగుతుందా అనుకుంటే అది పొరపాటే. కొంతమంది అధికారులు మామూళ్లకు పాల్పడుతూ ఈ వ్యవహారాన్ని చూసీచూడనట్లుగా వదిలేస్తున్నారు. 2021 నవంబర్ 11న వేటపాలెం మండలంలో ఓ వ్యక్తి వద్ద నుంచి గోవా నుంచి లారీలో తీసుకొచ్చిన రూ.20 లక్షల విలువైన మద్యాన్ని సెబ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీన్ని బట్టి గోవా మద్యం ఇక్కడ పెద్దఎత్తున విక్రయిస్తున్నారే అర్థమవుతోంది.

చీరాల మున్సిపల్ పరిధిలో పేరాల, ముంత వారి సెంటర్, గొల్లపాలెం, స్వర్ణ గేటు, దండుబాట రోడ్డు, రైల్వే ఓవర్ బ్రిడ్జి, సురేష్‌మహల్, స్టార్ స్టుడియో సమీపంలో సుమారు 10కి పైగా ప్రభుత్వ మద్యం దుకాణాలు ఉన్నాయి. రూరల్ పరిధిలో వాడరేవు, వేటపాలెం జబ్బార్ కాలనీ, దేశాయిపేట, జాండ్రపేట, పందిళ్లపల్లి, వాడరేవు టూరిజం దుకాణం, ఈపురిపాలెం, తదితర ప్రాంతాల్లో మరో 10 మద్యం దుకాణాలు ఉన్నాయి. మద్యపానాన్ని నిషేధించే దిశగా ప్రభుత్వమే కొన్ని పరిమితులతో, ఆన్‌లైన్ విధానంతో మద్యం దుకాణాలను ఏర్పాటు చేసి సిబ్బందితో అమ్మకాలు జరుపుతున్న విషయం తెలిసిందే. అయితే దళారులు ప్రభుత్వ మద్యం షాపులను కూడా వదలడం లేదు. దుకాణ సూపర్‌వైజర్లతో చేతులు కలిపి పలు బ్రాండ్లను అమ్మకాలు జరిపినట్లు చూపించి వాటిని రాత్రి వేళల్లో సంచులలో నింపి బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విక్రయించి తమ జేబులు నింపుకుంటున్నారు.

సెబ్ పోలీసులు స్వాధీనం చేసుకున్న గోవా మద్యం

ప్రభుత్వ ఆదాయానికి గండి..

గతంలో ప్రభుత్వ మద్యం దుకాణాల్లో ఒక్కొక్క దాంట్లో సగటున రోజుకు సుమారు రూ.2.50 లక్షల వరకూ అమ్మకాలు జరిగేవి. గోవా, తెలంగాణ, మిలిటరీ క్యాంటీన్ల మద్యాన్ని దిగుమతి చేసుకొని బ్లాక్ మార్కెట్ ద్వారా దళారులు అమ్మకాలు జరుపుతున్నారు. గంజాయి, నాటుసారా, మాదకద్రవ్యాలు కూడా విక్రయిస్తున్నారు. రోజు లక్షల్లో అక్రమ మద్యం వ్యాపారం సాగుతోంది. దీంతో ప్రభుత్వ దుకాణాల్లో అమ్మకాలు పడిపోయాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది.

దళారుల వ్యాపారం ఇలాగా..

పట్టణంలోని పేరాల మహాలక్ష్మి చెట్టు, దండుబాట రోడ్డు, గొల్లపాలెం, మూడు రోడ్డుల సెంటర్‌లో బ్లాక్ మార్కెట్ ఎక్కువగా నడుస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ మద్యం దుకాణంలో మ్యాన్స్ హౌస్ రకం ఫుల్ బాటిల్ ధర ఎంఆర్‌పి రూ.790. బయట బ్లాక్ మార్కెట్ లో రూ.600 నుంచి రూ.700 వరకు అమ్మకాలు జరుగుతున్నాయి. చీప్ క్వార్టర్ రూ.120 కాగా రూ.100 రూపాయలకే దొరుకుతోంది. దళారులు పేరాల, గొల్లపాలెం, దండుబాట, స్టార్ స్టుడియో సమీపంలోని దుకాణంలోనే కాక పలు ప్రభుత్వ షాపు సిబ్బందితో చేతులు కలిపి ఆన్‌లైన్‌లో అమ్మకాలు చూపిస్తున్నారు. బ్లాక్ మార్కెట్‌లో ఎంపిఆర్‌పి ధర కంటే రూ.150 అదనంగా అమ్మి తమ జేబులు నింపుకుంటున్నారు.

సెబ్ దాడులు అంతంతమాత్రమే...

చీరాల ప్రాంతంలో గత రెండు నెలలుగా సెబ్ అధికారుల దాడులు ఎక్కడా దాడులు నిర్వహించలేదు. దీంతో నాటు సారా. మాదక ద్రవ్యాలు విచ్చల విడిగా విక్ర యిస్తున్నారు. పెద్దఎత్తున నాటు సారా,మాదక ద్రవ్యాలు అందుబాటులో ఉంటడడంతో యువత మత్తుకు బానిసలు అవుతున్నారు. పండుగ రోజుల్లో దళారులు బ్లాక్ మార్కెట్ ద్వారా మద్యాన్ని విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా సెబ్ అధికారులు స్పందించి అక్రమ మద్యం వ్యాపారంపై ఉక్కు పాదం మోపి, గంజాయి, నాటుసారా, మాదకద్రవ్యాల రవాణా వ్యవస్థను అడ్డుకొని యువతను మత్తుకు బానిసలను కాకుండా కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

స్పందన అర్జీలను పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

స్పందన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. విజయకష్ణన్ తెలిపారు.కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై 105 మంది అర్జీలు అందజేశారు.కలెక్టర్ ప్రజల విన్నపాలను సావధానంగా విని కొని అర్జీలకు అక్కడికక్కడే పరిష్కారం చూపారు. మరికొన్నిటిని పరిశీలన, విచారణకు అధికారులను ఆదేశించారు. 'జగనన్నకు చెబుదాము' పోర్టల్లో నమోదైన అర్జీలపై అధికారులు ప్రత్యేకదష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. స్పందన, జగనన్నకు చెబుదాము పోర్టల్లో వచ్చే అర్జీలు పునరావతంగాకుండా అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలను ప్రత్యేక అధికారులు నిరంతరం తనిఖీలు చేయాలని కలెక్టర్ విజయకష్ణన్ ఆదేశించారు. దీర్ఘకాలిక సెలవుపై వెళ్లిన సచివాలయాల సిబ్బంది వివరాలపై నివేదిక ఇవ్వాలని కలెక్టర్ చెప్పారు. సచివాలయాల సిబ్బంది సెలవులకు జిల్లా పంచాయతి అధికారి అనుమతి తప్పనిసరిగా ఉండాలన్నారు. విధుల నిర్వహణలో నిర్లిప్తంగా వ్యవహరిస్తూ అధికారులపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న మెప్మాలోని చీరాల సిటీ మేనేజర్ రాణిని సస్పెండ్ చేయాలని మెప్మా పీడీని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ కె. శ్రీనివాసులు, డిఆర్‌ఒ కె. లక్ష్మీ శివజ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి ఒకే సమస్య పై పదే పదే వచ్చే అర్జీలను వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజయ కష్ణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఛాంబర్ నుంచి ఎంపిడిఒలు, తహాశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లుతో స్పందన అర్జీల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి పదే పదే వచ్చే అర్జీల పై ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. జిల్లాలో స్పందన కార్యక్రమంలో పదే పదే వచ్చే అర్జీలను మండల స్థాయి అధికారులు సంబంధిత సచివాలయ సిబ్బంది తో విచారణ జరిపి మంగళవారం సాయంత్రం లోగా కలెక్టరేట్ కు నివేదికను అందజేయాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీ నాగ జ్యోతి, సిపిఒ భారత్ కుమార్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్

అర్జీలను చట్టప్రకారం పరిష్కరించాలి : ఎస్‌పి

స్పందన కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులపై సకాలంలో స్పందించి చట్ట ప్రకారం పరిష్కారం చూపాలని ఎస్‌పి వకుల్ జిందాల్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఎస్‌పి కార్యాలయంలో సోమవారం సంద్పన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ స్పందన అర్జీలకు ప్రాధాన్యత ఇచ్చి నిర్ణీత సమయంలోపు విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఫిర్యాదిదారులకు చట్ట పరిధిలో సత్వర న్యాయం అందించాలన్నారు. అందుకోసం తీసుకున్న చర్యల గురించి నివేదికను ఎప్పటికప్పుడు పోలీసు ప్రదాన కార్యాలయానికి పంపాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్‌పి పి.మహేష్ , స్పందన సెల్ ఇన్స్పెక్టర్ వి.మాలకొండయ్య పాల్గొన్నారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న ఎస్‌పి వకుల్ జిందాల్

మహిళకు రూ.50 వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి-దరిశి

అనారోగ్యంతో బాధపడుతున్న దొనకొండ మండలం, గుట్టమీదపల్లికి చెందిన రితామేరీకి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ తన క్యాంపు కార్యాలయంలో రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అంతకు ముందు తన క్యాంపు కార్యాలయంలో తాళ్ళూరు మండల సచివాలయాల కన్వీనరు యాడిగ శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్‌ను ఘనంగా సన్మానించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన దరిశికి చెందిన వైసిపి బిసి నాయకులు జయసింహను ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ పరామర్శించారు. కార్యక్రమంలో తాళ్ళూరు ఎంపిపి శ్రీనివాసరావు, జడ్‌పిటిసి వెంకటరెడ్డి, దరిశి మండల కన్వీనరు వెన్నపూస వెంకటరెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ డైరక్టరు కుమ్మిత అంజిరెడ్డి, నాగార్జునరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వలి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి

ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు

ముండ్లమూరు: సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేర్చడమే ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలని ప్రతి ఇంటికీ చేర్చడమే ప్రభుత్వ ధ్యేయమని దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. సోమవారం మండలంలోని వసపుగల్లు గ్రామం ఎస్సీ కాలనీలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కాలనీలో ఉన్న దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి.. ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ వైవి సుబ్బయ్య, ఎంపిపి సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి, జెడ్‌పిటిసి టి రత్నరాజు, మేడికొండ జయంతి, ఏఎంసి డైరెక్టర్ అన్నపురెడ్డి బిక్షాలరెడ్డి, తహశీల్దార్ ఎస్ ఉషారాణి, ఎంపిడిఓ కుసుమకుమారి పాల్గొన్నారు.

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-చీమకుర్తి

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను పదేళ్ల పాటు పొడిగించడం పట్ల స్థానిక ఒకటవ సచివాలయంలో కౌన్సిలర్ తప్పెట బాబూరావు ఆధ్వర్యంలో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు దుడ్డు మార్కు, మట్టిగుంట రామాంజి పాల్గొన్నారు.

ఖేల్ ఇండియా గేమ్స్‌కు భార్గవి ఎంపిక

ప్రజాశక్తి-శింగరాయకొండ

జమ్మూకాశ్మీర్‌లోని జరుగు ఖేల్ ఇండియా గేమ్స్‌కు శింగరాయకొండకు చెందిన తన్నీరు భార్గవి ఎంపికయ్యారు. జమ్మూకాశ్మీర్లో ఫిబ్రవరి 10 నుంచి 12వ తేదీ వరకు జరిగే ఈ పోటీల్లో శింగరాయకొండకు చెందిన తన్నీరు భార్గవి పాల్గొంటారని ఒలంపిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

అన్నదాన సత్రానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-కొనకనమిట్ల

కొనకనమిట్ల మండలంలోని వెలుగొండలో వెలసిన శ్రీవెంకటేశ్వరస్వామి వారి పుణ్యక్షేత్రంలో అన్నదాన సత్రానికి స్థానిక శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వెలుగొండ ఆలయ పాలక మండలి ఛైర్మన్ సానికొమ్ము తిరుపతిరెడ్డి, మార్కాపురం మున్సిపల్ ఛైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, మార్కాపురం మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, 3వ వార్డు కౌన్సిలర్ అంబటిపూడి బాల చెన్నమ్మ, 2వ వార్డు ఇన్‌చార్జి నాయుడు పాల్గొన్నారు.

డ్రైవర్లకు ఉచితంగా వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-దరిశి

34వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా 100 మంది వాహనచోదకులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి.. మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టరు రవికుమార్, వైద్యులు బాషా, గీత, పద్మ పాల్గొన్నారు.

అథ్లెటిక్ పోటీల్లో విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

శ్రీకాకుళం జిల్లా కోటి రామ్మూర్తి స్టేడియంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలలో యర్రగొండపాలెంకు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన డీ ప్రవీణ్ అండర్ 17 విభాగంలో 3వ స్థానంలో, ఏపీ గిరిజన గురుకుల పాఠశాలలకు చెందిన ఆర్ శివకుమార్ నాయక్ 4 స్థానంలో గెలుపొందినట్లు సోమవారం ఆయా పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులకు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందలు తెలిపారు.

ముఖ ఆధారిత హాజరు తప్పనిసరి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఉపాధ్యాయులు ముఖ ఆధారిత హాజరు ఉదయం తొమ్మిది గంటలు లోపు తప్పకుండా వేయాలని ఎంఈవో పి.ఆంజనేయులు తెలిపారు. సోమవారం స్థానిక విద్యావనరుల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి

ప్రజాశక్తి-మార్కాపురం

బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను, దళిత కులాలను కించపరిచేలా దూషించిన రాయలసీమ యూనివర్సిటీ ఉద్యోగులు ఇస్మాయిల్, శ్రీనివాసరావులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మార్కాపురంలో దళిత సంఘాలు సోమవారం నిరసన ప్రదర్శన చేపట్టాయి. అనంతరం మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో డీమాండ్‌తో కూడిన వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో బిఎస్‌పి, ఎంఆర్‌పిఎస్, మాలమహానాడు, దళిత సంఘాల తరపున ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-మార్కాపురం

స్థానిక నెహ్రూ బజారులోని శ్రీసాయి బాబా మందిరంలో పేద వర్గానికి చెందిన వృద్ధులు, వికలాంగులకు సుమారు 800 వందల మందికి దుప్పట్లను ఆలయ కమిటీ సోమవారం పంపిణీ చేసింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పేరం సత్యనారాయణ, కోశాధికారి పివిఎల్ఎన్ నాగరాజు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'ఎకో టూరిజం'లో విద్యార్థులు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

అటవీ శాఖ రేంజర్ విశ్వేరరావు ఆధ్వర్యంలో మండలంలోని పెద్దబొమ్మలాపురం విద్యార్థులు, మార్కాపురం మండలంలోని చెన్నారెడ్డిపల్లి విద్యార్థులకు ఎకో టూరిజంను, ఈర్లకొండ ట్రెక్కింగ్ ద్వారా నల్లమల అటవీ ప్రాంత అందాలను చూపించారు.

చీకటి జీవోలతో పాదయాత్రను అడ్డుకోలేరు

టిడిపి ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి

ప్రజాశక్తి-గిద్దలూరు

తెలుగుదేశం పార్టీకి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్పుకోలేని వైసిపి ప్రభుత్వం, పాదయాత్రను అడ్డుకోవటానికి ఎన్ని చీకటి జీవోలు తెచ్చినా టీడీపీ శ్రేణులను, ప్రజలను అడ్డుకోలేరని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి యువగళం పోస్టర్‌ను ఆవిష్కరించారు.

మాట్లాడుతున్న ముత్తుముల అశోక్‌రెడ్డి

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

దరిశి: తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకల సందర్భంగా పార్టీ కార్యాలయంలో దరిశి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు కేక్ కట్ చేశారు. బొట్లపాలెం పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర పంచాయితీ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పాల్గొన్నారు.

సిఎస్‌పురం: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంగయ్య ఆదేశాల మేరకు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మన్నెపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.

మార్కాపురం: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో ఈ నెల 27వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పాదయాత్ర... ఎలాంటి అడ్డంకులు లేకుండా సాగిపోవాలని టిడిపి నేతలు ఆకాంక్షించారు. లోకేష్ జన్మదిన వేడుకలు ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన అనంతరం స్థానిక శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, ప్రధాన కార్యదర్శి కొప్పల శ్రీనివాసులు, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా యర్రగొండపాలెంలోని టిడిపి కార్యాలయంలో సోమవారం తెలుగు యువత ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా నాయకులు షేక్ వలి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు: బాలినేని

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని, పథకాలు పొందిన లబ్ధిదారులు ఎంతో సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సోమవారం నగరంలోని 33వ డివిజన్ పరిధిలోని జడ్పీ కాలనీలో పర్యటించారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, స్థానిక కార్పొరేటర్ పెద్దిరెడ్డి నియంతకుమారి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు, ఇంజనీర్ కె.మాల్యాద్రి, వైసిపి నాయకులు పెద్దిరెడ్డి బాస్కరరెడ్డి, షేక్ నాగూర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని

దేవసహాయం మృతికి సిపిఎం నివాళి

ప్రజాశక్తి-ముండ్లమూరు

మండలంలోని వేంపాడు గ్రామంలో సిపిఎం సభ్యులు గండి వెంకటయ్య తండ్రి గండి దేవసహాయం అనారోగ్యంతో చనిపోయారు. ఆయన మృతదేహాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌డి హనీఫ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు, ప్రజాశక్తి మేనేజర్ మేదరమెట్ల లక్ష్మీవరప్రసాద్, సిపిఎం మండల కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు, సిపిఎం మండల కమిటీ సభ్యులు బి హనుమంతరావు, పంట ఏడుకొండలు, పాలపర్తి యాకోబు, గంగినేని సత్యనారాయణ, ఎస్‌కె మీరావలి సందర్శించి నివాళులర్పించారు.

నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు

దర్శి కమిషనర్‌గా ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-దరిశి

దరిశి నగర పంచాయతీ నూతన కమిషనర్‌గా వై.ఉమామహేశ్వరరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన మంజునాథ్‌గౌడ్ కర్నూల్ జిల్లా ఎమిగనూరుకు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో ఉమామహేశ్వరరావు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నగర పంచాయితీ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్యను కమిషనరు సన్మానించారు. అనంతరం కౌన్సిలర్లు విసిరెడ్డి, మోహన్‌రెడ్డి కమిషనర్ ఉమామహేశ్వరరావును సన్మానించారు. పలువురు కమిషనరును మర్యాదపూర్వకంగా కలిశారు.

కొనకనమిట్ల ఎస్ఐగా దీపిక

ప్రజాశక్తి-కొనకనమిట్ల

కొనకనమిట్ల ఎస్ఐగా కడలి దీపిక సోమవారం బాధ్యతలు చేపట్టారు. దీపిక ఒంగోలు విఆర్‌లో విధులు నిర్వహిస్తూ కొనకనమిట్లకు వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ బాధ్యతలు నిర్వహించిన ఎస్ఐ ఫణిభూషణ్ ఒంగోలు విఆర్‌కు వెళ్లారు. ఎస్ఐకు ఏఎస్ఐ హాసన్, పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

రిలే దీక్షలో పాల్గొన్న పుల్లయ్య కుటుంబసభ్యులు

ఎంపిడిఓ కార్యాలయం వద్ద రిలే దీక్ష

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

మండలంలోని ఆదిమూర్తిపల్లె గ్రామంలోని స్వచ్ఛభారత్ కార్మికుడు కె.పుల్లయ్యను విధుల్లోకి తీసుకోవాలని సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో పుల్లయ్య కుటుంబ సభ్యులు రిలేనిరాహార దీక్ష చేశారు. దీక్షకు సిఐటియు నాయకులు టి.ఆవులయ్య, బి.నరసింహులు మద్దతు ఇచ్చారు. దీక్షలో గిద్దలూరు మండలం స్వచ్ఛభారత్ కార్మిక సంఘం నాయకులు ఎస్‌కె.భాషా, జి.ఆనందరావు, ప్రభాకర్‌కుమార్, పేతురు, దానమయ్య, నరసయ్య, కాశయ్య, పుల్లయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న శిద్దా రాఘవరావు దంపతులు

మాజీ మంత్రి శిద్దా విశేష పూజలు

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక హరిహరక్షేత్రంలో వాసవీ మాత ఆలయంలో రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మిపద్మావతి దంపతులు విశేష పూజల్లో పాల్గొన్నారు. సోమవారం వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శిద్దా దంపతులకు ఆలయ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో భారీ సంఖ్యలో వాసవీ మహిళలు, వేద పండితులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా బాక్సింగ్ పోటీలు

ప్రజాశక్తి-మార్కాపురం

స్థానిక 'వైఎస్ఆర్ క్రీడా వికాస కేంద్రం'లో శ్రీకోడి రామ్మూర్తి ఆరోగ్య క్రీడా మరియు వాసవీ విజన్ క్లబ్ సహకారంతో బాక్సింగ్ కోచ్ వేణు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాక్సింగ్ పోటీలను మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి సోమవారం ప్రారంభించారు. జిల్లా స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ రాజరాజేశ్వరి అధ్యక్షతన ఈ పోటీలు జరిగాయి. కార్యక్రమంలో పిన్నిక నాగేశ్వరావు, కాలంగి శ్రీనివాసరావు, గంగిశెట్టి కిరణ్‌కుమార్, చిన్నారావు, నారాయణం లావణ్య, దూపాటి మహేష్, జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

రియల్ వ్యాపారులపై చర్యలు చేపట్టాలి

ఆర్డీవోకు ప్రజాసంఘాల వినతి

ప్రజాశక్తి-కనిగిరి

నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు వేసి.. ప్రజలను మోసగిస్తూ లాభపడుతున్న రియల్టర్లపై చర్యలు తీసుకోవాలని కనిగిరి ఆర్డీవో కార్యాలయంలో ప్రజాసంఘాల నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. అధికారులు వెంచర్లలో హద్దురాళ్లు తొలగిస్తుంటే.. రియల్టర్లు వాటిని మళ్లీ ఏర్పాటుచేస్తూ లెక్కలేనితనంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. నిబంధనల మేరకు వెంచర్లు వేసేలా చొరవ చూపాలని కోరారు. అసైన్‌మెంట్ కమిటీని పునరుద్ధరించాలని, అసైన్‌మెంట్ వెంచర్లలో ప్లాట్లు కొనుగోలుచేసిన వారికి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని చర్యలు చేపట్టాలని కోరారు. అసైన్‌మెంట్ భూముల్లో వెంచర్లు వేసిన వారిపై చర్యలు చేపట్టడంతో పాటు ఆ భూములను పేదలకు పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల

ఆర్డీవోకు అర్జీ ఇస్తున్న ప్రజాసంఘాల నాయకులు

నాయకులు పాలూరి రమణారెడ్డి, జివి రామారావు, పివిశేషయ్య, డి మల్లికార్జునరావు, బడుగు వెంకటేశ్వర్లు, ఎం రామకృష్ణయ్య, యు కొండయ్య, జి బాలిరెడ్డి పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

హేతువాదాన్ని పెంపొందించే వేమన పద్యాలు

ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-పొదిలి

ప్రజా కవి యోగి వేమన పద్యాల ద్వారా ఆధునిక సమాజంలో హేతువాదం పెంపొందుతోందని మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రజా కవి యోగి వేమన జయంతి సందర్భంగా మండల స్థాయి పద్యపఠన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో పద్య, రచన పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు మెమెంటోలు ప్రదానం చేశారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించి వేమన శతకం పుస్తకాన్ని బహుకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు కల్లం సుబ్బారెడ్డి, మండల వైసిపి కన్వీనర్ హనీమూన్ శ్రీనివాసరెడ్డి, నగర పంచాయతీ బీసీ సెల్ అధ్యక్షులు పులగొర్ల శ్రీనివాసులు, విశ్రాంత ఉపాధ్యాయులు మోహనకృష్ణ పాల్గొన్నారు.

ఇన్‌ఫ్రా ఫ్లైయాస్ బ్రిక్స్ ప్రారంభం

పొదిలి పట్టణంలోని దర్శి రోడ్ లో కుంచేపల్లి గ్రామానికి చెందిన పేరం పాపిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పేరం సుభాష్ చంద్ర బోస్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన జె. హెచ్. ఇన్‌ఫ్రా ఫ్లై యాష్ బ్రిక్స్ కేంద్రాన్ని మార్కాపురం శాసనసభ్యులు నాగార్జునరెడ్డి సోమవారం ప్రారంభించారు.

యువగళం వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కొండపి

యువతకు ఉద్యోగ భరోసా టిడిపితో సాధ్యమని టిడిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బెల్లం రామకృష్ణ అన్నారు. సోమవారం నాడు టిడిపి కార్యాలయంలో లోకేష్ చేపట్టబోయే యువగళం వాల్‌పోస్టర్లను కొండపి మండల యూత్ అధ్యక్షులు కాలేషా ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఈ పాదయాత్రకు కొండపి నియోజకవర్గం నుంచి భారీగా తరలివెళ్లి సంఘీభావం తెలుపుతామన్నారు. వచ్చే నెలలో లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా కొండపి నియోజకవర్గంలో కూడా యువత పాదయాత్ర చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సింగరాయకొండ మండల యూత్ అధ్యక్షులు షేక్.సనా పాల్గొన్నారు.

రైతుభరోసా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-పిసిపల్లి

మండలంలోని గుదెవారిపాలెం సచివాలయంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ సోమవారం ప్రారంభించారు. గుదెవారిపాలెం గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను గురించి వివరించారు. కార్యక్రమంలో పంచాయితీరాజ్ డిఇ ఆదిశేషు, ఎఇ తిరుపాలయ్య, ఎంపిడిఓ డి.వి.రమణారెడ్డి, ఇఓఆర్‌డి పి.నాగమల్లేశ్వరి, పంచాయితీ కార్యదర్శి ఎం.లక్ష్మీనారాయణ, మురుగమ్మి ఎంపిటిసి చెరుకూరి సతీష్, సచివాలయాల కన్వీనర్ శీలం సుదర్శనం, మాజీ సర్పంచి మేకల మాల్యాద్రి, మాజీ మండల ఉపాధ్యక్షులు మహేష్‌నాగ్, వైసిపి నాయకులు రమేష్, ఎస్.జార్జి, ఆర్.బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

వెంకటలక్ష్మమ్మకు టిడిపి నేతల నివాళి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

మండలంలోని పెద్దగొల్లపల్లిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పగడాల శ్రీరాములురెడ్డికి మాతృవియోగం కలిగింది. ఆయన మాతృమూర్తి వెంకటలక్ష్మమ్మ అనారోగ్యంతో మతిచెందారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తండ్రి నరసారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, నాయకులు గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, పివి ఆచారి ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి.. నివాళులర్పించారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీ లేని పోరాటాలు

సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు

ప్రజాశక్తి-పొన్నలూరు

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిఐటియు రాజీ లేని పోరాటాలు చేస్తోందని జిల్లా అధ్యక్షులు గంటెనపల్లి శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో పొన్నలూరు మండల కమిటీ సమావేశం షేక్.ఇమామ్ సాహెబ్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ వీఓఏలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిరోజూ తంబ్ వేయాలని ఆంక్షలు పెట్టడాన్ని సిఐటియు మండల కమిటీ వ్యతిరేకిస్తోందన్నారు. కాంట్రాక్టు

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు

ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి వేశపోగు చినబాబు, వీఆర్‌ఏ సంఘం జిల్లా అధ్యక్షులు కల్వకూరి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కనిగిరి

స్థానిక అమరావతి గ్రౌండ్‌లో టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు ముచ్చుమారి చెంచిరెడ్డి, రాచమళ్ల శ్రీనివాసరెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, షేక్ ఫిరోజ్, చింతలపూడి తిరుపాలు, బ్రహ్మాగౌడ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే స్వామికి కేక్ తినిపిస్తున్న టిడిపి నాయకులు

కొండపి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువతకు ఆదర్శంగా నిలిచాడని కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు కొండపిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లోకేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు జి.రామయ్యచౌదరి, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి రావిపాటి మదుసూదనరావు, బత్తుల నారాయణస్వామి, నరసారెడ్డి, తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, నన్నూరు సుబ్బరామయ్య, బూదవాటి సోమయ్య, శంకర్, బొద్దులూరి మోహన్, పెద్దోడు, రావిపాటి వెంకటరావు, సుధాకర్, దేవర, మండలంలోని టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు జన్మదినోత్సవం సందర్భంగా కార్యకర్తలు పార్టీ మండల కార్యాలయంలో సోమవారం కేక్ కట్ చేసి.. శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌ఛార్జి దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మండల తెలుగు యువత నాయకులు కె.భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

జరుగుమల్లి: స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. తెలుగు దేశం పార్టీ కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు నాయకులకు మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో ఏలూరి రాంబాబు,పెదబాబు, నరాల సోమయ్య, దగ్గుమాటి సుబ్బారెడ్డి, వట్టిగుంట శివాజీ, చదలవాడ బ్రహ్మేంద్రం, దామచర్ల శ్రీను, బత్తిన పూర్ణ చంద్రరావు, కొమ్మాలపాటి కృష్ణ, చెన్నారెడ్డి నరసింహారావు, హరినాద్, రాము పాల్గొన్నారు.

పొదిలి: తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ ప్రకాశంజిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా ఆధ్వర్యంలో సోమవారం నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు), పొదిలి పట్టణ టిడిపి అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, కాటూరి శ్రీను పాల్గొన్నారు.

జరుగుమల్లిలో లోకేష్ జన్మదిన వేడుకల్లో టిడిపి నాయకులు

ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుందురు

ప్రజల సమస్యల పరిష్కారానికే 'గడపగడపకూ..': ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పొదిలి

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి సారథ్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికే గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. పట్టణం లోని 1వ వార్డులో గడపగడపకూ.. కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు సానికొమ్ము శ్రీనివాస రెడ్డి, దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, పులగొర్ల శ్రీనివాసులు, యక్కలి శేషగిరిరావు, గూడూరి వినోద్, మల్లావురం చినసరసింహులు, సిసికెఆర్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

కుళాయి పనుల పరిశీలన

ప్రజాశక్తి-తర్లుపాడు

ఇంటింటికీ కుళాయి పనులను క్వాలిటీ కంట్రోల్ డిఇ గొట్టిపాటి శ్రీనివాసులు సోమవారం పరిశీలించారు. తర్లుపాడులోని ఎస్సీపాలెంలో నాబార్డ్ ద్వారా జరుగుతున్న ఇంటింటికీ కుళాయి పనులను క్వాలిటీ కంట్రోల్ ఒంగోలు డిఇ గొట్టిపాటి శ్రీనివాసులు పరిశీలించారు. ఎంత మేర పనులు పూర్తయ్యాయో అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో ఆర్ డబ్ల్యుఎస్ ఏఇ జ్యోతి, తర్లుపాడు ఇంజనీరింగ్ అసిస్టెంట్ రవి, పంపు మెకానిక్ గాలి వెంకటరంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పాఠశాల యు డైస్ ఈ నెల 26వ తేదీ లోపల పూర్తి చేయవలసిన ఎటువంటి తప్పులు లేకుండా పాఠశాల సమాచారం ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ఎస్ఏ-1 ఫలితాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఎంఇఓ బి. మస్తాన్‌నాయక్ పేర్కొన్నారు. మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహంతు నాయక్. కిరణ్ కిషోర్ కుమార్, సలాం ఖాన్ పాల్గొన్నారు.

నేతాజీ వేషధారణలో ఫ్రీడంబర్డ్స్ చిన్నారులు

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి

ప్రజాశక్తి-అర్ధవీడు

అర్ధవీడులో మాజీ సైనికుల ఆధ్వర్యంలో సోమవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా మండలం మాజీ సైనికుల అధ్యక్షులు కార్యదర్శి డాక్టర్ షేక్ మౌలాలి, షేక్ మహబూబ్ బాషా నేతాజీ చిత్రపటానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో మాజీ సైనికులు డి.ఖాసీం, ఎస్.ఎం. బాషా, అంజి, షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

ఒంగోలు: స్థానిక లాయరుపేటలోని ఫ్రీడంబర్డ్స్ ఆర్గనైజేషన్‌లో స్వాతంత్ర్య సమర యోధులు సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ వేషధారణలో చిన్నారులు అలరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఎస్.పుష్పేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

26న ట్రాక్టర్ల ర్యాలీని జయప్రదం చేయండి

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

కిసాన్ సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన రైతాంగ ఉద్యమంలో కేంద్రప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఈనెల 26న ఒంగోలు నిర్వహిస్తున్న ట్రాక్టర్ల ర్యాలీని జయప్రదం చేయాలని రైతు కౌలు రైతు సంఘాల జిల్లా నాయకులు జె.జయంతి బాబు, ఎస్.కె.మాబు కోరారు. మండల పరిధిలోని అమ్మనబ్రోలు, చీర్వానుప్పలపాడు గ్రామాల్లో సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీ రైతాంగం ఏడాది పాటు చలి,వాన లెక్క చేయకుండా చేపట్టిన ఉద్యమం ఫలితంగా దిగివచ్చిన కేంద్రప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తుందని విమర్శించారు. వ్యవసాయ ఉత్పత్తి ధరలు పెరిగి పండించిన పంటలకు మద్దతు ధర లేక రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారు. రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలని, వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ మీటర్లను ఎత్తివేయాలని, 2022లో తెచ్చిన విద్యుత్ సవరణ చట్టం ఎత్తివేయాలని, ఢిల్లీ ఉద్యమంలో చనిపోయిన రైతుకుటుంబాలకు నష్టపరిహారం అందించాలనే డిమాండ్లతో తలపెట్టిన ట్రాక్టర్ల ర్యాలీలో రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సంయుక్త మోర్చా నాయకులు చుంచు శేషయ్య, చుండూరి రంగారావు, హనుమారెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న నాయకులు

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండల పరిధిలోని ఉప్పుగుండూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుచున్న టి. కార్తీక్ అనే విద్యార్థి రాష్ట్రస్థాయిలో నిర్వహించిన లాంగ్ జంప్, హైజంప్‌లో ప్రతిభ చూపి ప్రథమ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ కెపి. రంగనాయకులు తెలిపారు. శ్రీకాకుళంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి 66వ లాంగ్ జంప్, హైజంప్‌లో ప్రథమ స్థానం సాధించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన కార్తీక్‌ను ప్రిన్సిపల్ కెపి. రంగనాయకులు, కళాశాల అధ్యాపక బృందం, గ్రామస్తులు అభినందించారు. **పంగులూరు :** జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో సోమవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా సేవ్ ద గర్ల్ చైల్డ్ నార్మ్ అనే అంశంపై బాపట్లలోని ఎబిఎం హైస్కూల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండల పరిధిలోని చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని గొట్టిపాటి సజన ప్రథమ బహుమతి సాధించి రూ.10 వేల పదివేల నగదు బహుమతిని కైవసం చేసుకుంది. ఈనెల 24వ బాలిక దినోత్సవం సందర్భంగా చీరాలలోని కెజిబి పాఠశాలలో నిర్వహించనున్న కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ చేతుల మీదుగా సజన బహుమతిని అందుకోనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుమ్మా శ్రీనివాసరావు తెలిపారు. జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలో ప్రథమ స్థానం సాధించిన సజనను గ్రామ సర్పంచి పెంట్యాల కష్ణారావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కీర్తిశ్రీ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుమ్మా శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు. **బాపట్ల రూరల్ :**జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపాలిటీ ఎయిడెడ్ పాఠశాలలు, విద్యార్థులకు జిల్లా స్థాయిలో వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు డిఇఒ. రామారావు తెలిపారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయుడు సాదిక్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు. **భట్టిప్రోలు :** గుళ్లపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి స్థాయి ఎన్‌ఎంఎంఎస్ పరీక్షల్లో వేమూరు నియోజకవర్గ పరిధిలోని ఐలవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వేమవరపు లక్ష్మణ్ ప్రథం స్థానం, గుంటి దీప్తి నాగ కౌసల్య ద్వితీయ స్థానం సాధించినట్లు పాఠశాల హెచ్‌ఎం కాటూరు లక్ష్మీనారాయణ తెలిపారు.

తహశీల్దారుకు వినతి

మద్దిపాడు : శ్మశాన వాటిక స్థలాన్ని ఫెన్సింగ్ ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తహశీల్దార్ జె. లక్ష్మీనారాయణకు మండల పరిధిలోని కొలచనకోట ఎస్‌టి కాలనీ వాసులు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ శ్మశాన వాటిక సంబంధించిన ఎకరం స్థలానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శ్మశాన వాటికకు ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను తొలగించి స్థలాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బా వెంకటేశ్వర్లు, కాలనీ వాసులు, నరసింహారావు. శివయ్య, ఏడుకొండలు సిరి బాబు, వీరాస్వామి, నాగార్జున పాల్గొన్నారు.

నారా లోకేష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-రేపల్లె

స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోదరుడు అనగాని శివప్రసాద్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జివి. రామారావు పంతాని మురళి పంతాని సాయికుమార్, కౌన్సిలర్ రామకష్ణ, టిడిపి నాయకులు మేక రామకష్ణ, నల్లూరి అజయ్ కుమార్, సురేష్, చెన్ను నాగ మల్లేశ్వరరావు, పి.మల్లికార్జున రావు, ఖాదర్ బాషా, పొన్నూరు గౌరీ, రామకుమారి, శ్రీలక్ష్మి, అరుణ కుమారి, జయప్రద హేమశ్రీ, అంక నాగదేవి పాల్గొన్నారు. **సంతనూతలపాడు రూరల్ :** నారా లోకేష్ జన్మదినం సందర్భంగా కేక కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, మండల కార్యదర్శి రావుల సుబ్బారావు, గ్రామ అధ్యక్షుడు బొడ్డు శంకర్, గ్రామ కార్యదర్శి మాదాల శ్రీనివాసరావు, బాపట్ల పార్లమెంట్ ఎస్‌సిసెల్ కార్యదర్శి ప్రధాన కార్యదర్శి రంపతోటి అంకారావు, టిడిపి బాపట్ల పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు, తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు నార్నె మాధవీలత ,టిఎన్ టియుసి, మండల అధ్యక్షుడు మందాడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. **పామూరు :** స్థానిక శేషమహల్ థియేటర్‌లో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి బొల్లా మాల్యాద్రి చౌదరి, టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ రహంతుల్లా, ప్రభాకర్ చౌదరి, రమణయ్య, సుబ్బారావు, సాంబయ్యకోటిరెడ్డి,మాలకొండరాయుడు, హుస్సేన్‌రావు యాదవ్, డోలా శేషు, నారాయణ పాల్గొన్నారు.

రేపల్లెలో కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

వైద్యసేవలు అభినందనీయం : ఎంపిడిఒ

ప్రజాశక్తి - నిజాంపట్నం

ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎంపిడిఒ నర్రా నాగలక్ష్మి తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్‌లో సిబ్బందితో సోమవారం సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది విస్తృత సేవలు అందినందిస్తున్నట్లు తెలిపారు. దీంతో ప్రభుత్వ వైద్యసిబ్బంది ప్రజలకు నమ్మకం కలిగినట్లు తెలిపారు. ప్రభుత్వం వైద్యశాలలో అన్ని రకాల వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. విలువైన మందులు, సూపర్ స్పెషలిటీ హాస్పిటల్‌లో లభ్యమయ్యే వైద్య సదుపాయాలు కూడా ప్రజలకు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. హాస్పిటల్ అభివద్ధి కమిటీ సభ్యులు కన్నా శ్రీనివాసరావు, నాయుడు వెంకటేశ్వరరావు, పరిశా శ్రీలక్ష్మి మాట్లాడుతూ వైద్యసిబ్బంది బాధ్యతతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. హాస్పిటల్ కావాల్సిన మౌలిక సదుపాయాలు, అదనపు గదులు నిర్మాణం, ఇతర సౌకర్యాలు కోసం రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు ప్రభుత్వంతో మాట్లాడి సమకూర్చడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ నాగలక్ష్మి

ఊరచెరువు అలుగుకు మరమ్మతులు

ఇంకొల్లు రూరల్ : మండల పరిధిలోని పావులూరు ఊర చెరువు అలుగు గోడ ఆకస్మికంగా కూలిపోయింది. దీంతో స్పందించి గ్రామ సర్పంచి పులఖండం సుబ్బాయమ్మ వెంకారెడ్డి ఆధ్వర్యంలో వెంటనే మరమ్మతులు చేయించారు. మరమ్మతు పనులు ఎపిడిఒ సి.హెచ్ కృష్ణ పరిశీలించారు. అత్యవసర మరమ్మతుల్లో భాగంగా గోడ కూలిన ప్రాంతంలో 700 బస్తాల ఇసుక బస్తాలను వేసి చెరువులోని నీరు బయటకు వెళ్లకుండా చర్యలు చేపట్టారు. దీంతో గ్రామస్తులు ఊపిరిపీల్చుకున్నారు. అనంతరం పావులూరు గ్రామంలో నిర్మాణంలోనున్న ఆర్‌బికె, సచివాలయాల భవనాలను పరిశీలించారు.

అలుగు మరమ్మతు పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ

29న వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్ 32వ వార్షికోత్సవం, రావిపూడి వెంకటాద్రి 102వ జయంతి సందర్భంగా ఈనెల 29న ఇంకొల్లులో ప్రకాశం, బాపట్ల జిల్లాల స్థాయిలో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 6,7 తరగతుల విద్యార్థులకు మూఢ నమ్మకాల నిర్మూలన అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 8,9,10 తరగతుల విద్యార్థులకు లౌకికవాదం- భారత రాజకీయాలు, ఇంటర్ విద్యార్థులకు ప్రజాస్వామ్యం-భారత దేశం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 6, 7 తరగతుల విద్యార్థులకు సైన్సు వల్ల ఉపయోగాలు, 8, 9, 10 తరగతుల విద్యార్థులకు శాస్త్రీయ దక్పథం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు భారత రాజ్యాంగం-నేటి మత చాందసత్వం అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

400 మందికి వైద్యపరీక్షలు

కారంచేడు : మండల పరిధిలోని దగ్గుబాడు గ్రామంలోని శ్రీకనక నాగవరపమ్మ దేవాలయం వద్ద సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ వైద్యులు కంటి, బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గుండె, కిడ్నీ ,విష జ్వరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రతల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామాంజనేయులు, ఆప్తమాలజిస్ట్ సునీల్, స్వాతి, రాణి కిమ్స్ హాస్పిటల్స్ సిబ్బంది, దగ్గుబాడు మాజీ సర్పంచి, మండల కో ఆప్షన్ సభ్యులు ముల్లా నూర్ అహ్మద్ , ఎంపిటిసి షేక్ మౌలాలి, సొసైటీ మాజీ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్ , ముల్లా అలీ, షేక్ అబ్దుల్ ఖాదర్ , ముల్లా సుభాని, గోపతోటి బాబూరావు, సురేష్, ఫకీర్ సాహెబ్ పాల్గొన్నారు.

స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్‌గా తోట శ్రీనివాసులు

ప్రజాశక్తి - గిద్దలూరు

గిద్దలూరు కోర్టు సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్‌గా తోట శ్రీనివాసులు సోమవారం విధుల్లో చేరారు. ఈయన గతంలో దర్శి కోర్టులో జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా పనిచేశారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది శ్రీనివాసులుకు అభినందనలు తెలిపారు

17 నుంచి మహాశివరాత్రి తిరునాళ్ల

ప్రజాశక్తి-రేపల్లె

మండల పరిధిలోని అరవపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ బాలకోటేశ్వర స్వామి మహాశివరాత్రి తిరునాళ్ల వచ్చేనెల 17,18,19 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తహశీల్దారు వీరవసంతరావు తెలిపారు. రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దారు అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో సోమవారం సమీక్ష సమావేశ నిర్వహించారు . ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ తిరునాళ్ల వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్య లేకుండా దేవాలయాల వద్ద అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. మూడు రోజులపాటు గ్రామంలో మద్యం విక్రయాన్ని నిషేధించాలన్నారు. పారిశుధ్యం మెరుగు పరచాలని అధికారులకు సూచించారు. తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు సత్యనారాయణ, ఆర్ఐ విజేందర్‌రావు, రాంబాబు, సీనియర్ అసిస్టెంట్ దుర్గాప్రసాద్, దేవస్థానం ఇఒ రాజేశ్వరరావు, ఇన్స్పెక్టర్ కుమార్, ఎస్ఐ అబ్దుల్ రజాక్, భరత్, ఆర్‌టిసి డిఎం జాన్ సుందరం, ఎంపిడిఒ మల్లికార్జునరావు, గ్రామ సర్పంచి లోయ బాబు, నాంచారయ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న అయ్యపరెడ్డి

కనీస వేతనాలు అమలు చేయండి

- ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయ్యపరెడ్డి
- కొనసాగుతున్న 108 ఉద్యోగుల దీక్షలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అరబిందో యాజమాన్యం 108 ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఆర్టీసి ఎస్‌డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అయ్యపరెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్ వద్ద 108 సర్వీస్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయ్యపు రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకి ప్రభుత్వం లొంగిపోతుందని, అరబిందో యాజమాన్యం 108 ఉద్యోగులకు కార్మిక చట్టాల అమలు జరపటం లేదన్నారు. కనీస వేతనాలు, ఓటి అమలు చేయకుండా, పిఎఫ్, ఈఎస్ఐ యాజమాన్యం వాటా కూడా కార్మికుల వద్ద తీసుకుంటుందన్నారు. తప్పుడు పద్ధతులలో 108 ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవట్లేదని విమర్శించారు. సుదీర్ఘ కాలంగా ఉద్యోగాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందని, బెదిరింపులు, తొలగించటం, కక్ష సాధింపు చర్యలు తీసుకుంటుందన్నారు. అక్రమ బదిలీలు చేయటం మాని కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు మాట్లాడుతూ 108 ఉద్యోగులను కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించాలని అడుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోక పోవడం దుర్మార్గమన్నారు. 108ఉద్యోగులను చిన్న చూపు చూడటం సహించ రని విషయమన్నారు. ఇచ్చిన ఉద్యోగాల లో వెయిటేజ్ ప్రభుత్వ రంగంలో ఉపాధి కల్పిస్తామని ముఖ్యమంత్రి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ 4, సంవత్సరాలు అయినా నెరవేరలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 108, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేకపోతే తరువాత జరిగే పరిణామాలకు ప్రభుత్వం బాధ్యత వహించాలని, సిఐటియు ఆధ్వర్యంలో 108 ఉద్యోగులు చేసే పోరాటాలకు సంపూర్ణ మద్దతు ఇస్తామన్నారు. దీక్షల లో జి. రత్నకుమారి, ఎం.చిరంజీవి, ఎం.బాలవంశీ, కె. ఆదామ్, ఎస్‌కె జిలానీ భాషా లు కూర్చున్నారు. కార్యక్రమానికి యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సి హెచ్ భాస్కర్ , వైస్ ప్రెసిడెంట్ పి.హరిబాబు నాయకత్వం వహించారు. దీక్షల్లో జిల్లావ్యాప్తంగా 108 ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై

ఐక్య పోరాటాలకు సిద్ధం

జెవివి జిల్లా నాయకులు ఏవి.పుల్లారావు పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగ, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాబోయే రోజుల్లో ఐక్య పోరాటాలు సిద్ధం కావాలని జెవివి జిల్లా నాయకులు ఏ వి పుల్లారావు పిలుపునిచ్చారు. స్థానిక ప్రజాసంఘాల జిల్లా కార్యాలయం ఎల్‌బిజి భవన్‌లో ఉపాధ్యాయ, కార్మిక, జెవివి ,ప్రజాసంఘాల ఐక్యవేదిక సమావేశం సోమవారం జరిగింది. కార్యక్రమానికి ఉపాధ్యాయ సంఘం నాయకులు ఎం.లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏ వి పుల్లారావు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, నిత్యావసర ధరలు తగ్గించాలని, కార్పొరేట్ సంస్థల వ్యతిరేక విధానాలను ఖండిస్తూ విశాల ఐక్యత వేదికగా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి వి కొండారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తే ప్రజల భావ స్వేచ్ఛ అని కూడా అనుమతి లేకుండా జీవో నెంబర్ 1ని తీసుకొచ్చిందన్నారు. ర్యాలీ, ప్రదర్శన, ప్రజాసంఘాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళే పద్ధతిపై నిర్బంధం విధిస్తూ జీవో నెంబర్ 1ని అవలంబించటాన్ని ఖండించారు. ఉద్యోగ, కార్మికులకు వేతనాలు సకాలంలో రావటం లేదని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమానం పనికి సమాన వేతనం ఇవ్వకపోగా వారిపై ఉద్యోగ భద్రత, రాజకీయ వేధింపులు పెరుగుతున్నాయన్నారు. స్కీం వర్కర్స్ గా పని చేస్తున్న కార్మికులకు, అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజనం, ఆర్‌పిలకు గౌరవేతనం పేర రూ.10 వేలు ఇస్తూ వెట్టి చాకిరి చేయించుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా సంఘాలు ,ఉద్యోగ కార్మికులు ఐక్య పోరాటానికి సన్నద్ధం కావాలన్నారు. సిఐటియు జిల్లా నాయకులు చీకటి శ్రీనివాసరావు , నగర ఉపాధ్యక్షులు జి .రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలని, అన్ని వర్గాల కార్మికులు, ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి టి మహేష్, నగర ఉపాధ్యక్షులు దామా శ్రీనివాసులు ,తంబి శ్రీనివాసులు ఆర్టీసీ ఎస్‌డబ్ల్యుఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బివి రావు, పి శ్రీనివాసరావు, జెవివి సుజాత, మెడికల్ రిప్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు సిహెచ్ చిరంజీవి, జె ఉదయ్ కిరణ్, బి.సురేంద్ర, ఎల్‌విసి ఇన్సూరెన్స్ బ్రాంచ్ కార్యదర్శి పారా శ్రీనివాసరావు, లాయర్ అసోసియేషన్ (ఐలు) జిల్లా నాయకులు డి. ఏడుకొండలు, ఎమ్‌డి యాసిన్, జె వి వి జిల్లా కార్యదర్శి జయప్రకాష్ నారాయణ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎస్ రవి, డి వీరాంజనేయులు, ఈ.సుబ్బారావు, ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కంకణాల రమాదేవి, ఎస్ డి షమ్మీ ,జిల్లా నాయకులు జి ఆదిలక్ష్మి, పెన్షనర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎం శేషయ్య, మున్సిపల్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసరావు నాయకులు, శ్రీరామ శ్రీనివాసరావు, కె.గోపి, కెవిపిఎస్ నాయకులు అత్తింటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెవివి జిల్లా నాయకులు ఏవి.పుల్లారావు

అంగన్‌వాడీ హెల్పర్లకు పదోన్నతులు కల్పించాలి

కలెక్టర్‌కు యూనియన్ నేతల వినతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో పనిచేస్తున్న అంగన్‌వాడీ హెల్పర్లు, వర్కర్లకు పదోన్నతులు కల్పించాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఏపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నేతలు కోరారు. ఈమేరకు సోమవారం స్థానిక స్పందన కార్యక్రమంలో అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లాఅధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ జిల్లాలో అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులు చాలా కాలంగా ఖాళీగా ఉన్నాయన్నారు. అర్హులైన హెల్పర్లు, పదోన్నతులు ఇస్తామని గతంలో ప్రభుత్వం జీవో ఇచ్చిందన్నారు. జిల్లాలో గతంలో కొంత మందిని హెల్పర్లను వర్కర్‌గా నియమించారన్నారు. ఈ కాలంలో ఉన్న ఖాళీలలో అన్ని జిల్లాల్లో అర్హులైన వారికి పదోన్నతులు ఇచ్చారని, ప్రకాశం జిల్లాలలో ఇవ్వలేదన్నారు. జీవోపై కోర్టుకెళితే న్యాయ స్థానం పదోన్నతులు ఇవ్వాలని ఆదేశాలిచ్చిందన్నారు. వారిలో 10 మందికి పదోన్నతులు ఇచ్చారని, మిగిలిన వారికి ఇంత వరకు ప్రమోషన్స్ ఇవ్వలేదన్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని హెల్పర్లుగా ఉండి ఖాళీలకు అర్హులైన వారితో భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో జి.గోవిందమ్మ, జి.శ్రీదేవి, జి.అశ్విని, జి.శిరీష, అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.

స్పందనలో అర్జీ ఇస్తున్న యూనియన్ నేతలు

స్పందన ఫిర్యాదులపై

సత్వర చర్యలు తీసుకోవాలి: ఎస్పీ

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

స్పందన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి సత్వర చర్యలు తీసుకోవాలని ఎస్‌పి మల్లికగర్గ్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్‌పి కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఎస్‌పి మాట్లాడుతూ స్పందనకు 93 ఫిర్యాదులు వచ్చాయని, వారితో స్వయంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవడం జరిగిందన్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీస్ స్టేషన్లకు పంపామని, వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించి చట్టప్రకారం విచారణ జరిపి సత్వరం న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎయస్‌పిలు కె.నాగేశ్వరరావు(అడ్మిన్), ఎస్.వి.శ్రీధరరావు(క్రైం), డిఎస్‌పిలు రామక్రిష్ణ (డిటిసి), బి.మరియదాసు (ఎస్‌బి), ఇన్‌స్పెక్టర్ కె.రాఘవేంద్ర, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

సమస్యలు వింటున్న ఎస్‌పి మల్లికగర్గ్

రెవెన్యూ పిటీషన్లపై నిర్లక్ష్యం వద్దు: కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్పందన అర్జీలు, ముఖ్యంగా రెవెన్యూ పిటీషన్లను పరిష్కరించడానికి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించకుండా ఆఫీసులకే పరిమితమై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన 'స్పందన', 'డయల్ యువర్ కలెక్టర్' కార్యక్రమాలలో ప్రజల నుంచి ఫిర్యాదులను, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను సంబంధిత అధికారులు నిర్దిష్ట గడువులోపు సహేతుకంగా క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని పునరుద్ఘాటించారు. పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు పర్యవేక్షణ కమిటీ గుర్తిస్తే ఆ అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వద్దని దీక్ష

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ మార్కాపురం నియోజకవర్గ నాయకులు అందె నాసరయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు షేక్ ఖాసిం, సిపిఐ నాయకులు దుప్పట్ల కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

మన పార్టీగా భావించాలి

- 'వరికూటి'ని 20 వేల మెజారిటీతో గెలిపించాలి
- నాయకులకు బాలినేని శ్రీనివాసరెడ్డి సూచన

ప్రజాశక్తి-టంగుటూరు

నా అనేది వద్దని.. అందరూ మన పార్టీగా భావించి సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఇచ్చిన హామీ మేరకు కొండపిలో వైసిపి జెండా ఎగురవేయాలని వైసిపి ప్రాంతీయ కోఆర్డినేటర్, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక కొండపి రోడ్డులోని సివిఆర్ కళ్యాణమండపంలో కొండపి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలినేని మాట్లాడుతూ గతంలో ఏఎంసిలోని పదవులన్నీ పురుషులకే ఇచ్చే వారని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. గోగినేని వెంకటేశ్వర్లుకే ఈ పదవి దక్కుతుందని తాను భావించానని, కానీ గోగినేని శారదమ్మకే ఏఎంసీ ఛైర్మన్ రాత ఉందన్నారు. జగన్మోహన్‌రెడ్డి చేపడుతున్న సామాజిక న్యాయంలో భాగంగా అందరూ మహిళలకే పదవులు దక్కుతున్నాయని, రానున్న ఎన్నికలలో తరకు ఎమ్మెల్యే అభ్యర్థిత్వం ఇవ్వకుండా తన భార్యకు టిక్కెట్ ఇచ్చినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. గ్రూపులు పక్కన పెట్టి కొండపి నియోజకవర్గంలో వరికూటి అశోక్ బాబును 20 వేల మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తొలుత కొండపి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా గోగినేని శారద, వైస్ ఛైర్మన్‌గా మాలే రంగారెడ్డి, డైరెక్టర్లతో సింగరాయకొండ ఏఎంసి కార్యదర్శి వి నారాయణ ప్రమాణస్వీకారం చేయించారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ కొండపి నియోజకవర్గంలో అశోక్‌బాబు అందరినీ కలుపుకొని పోవడం లేదని కొందరు ప్రచారం చేస్తున్నారని, అందరూ కలిసిమెలిసి పనిచేసి.. అశోక్‌బాబును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సూచించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు మాట్లాడుతూ ఇప్పటివరకూ తాను ఇన్ ఛార్జి పదవిలో ఉన్నప్పటికీ ఏమీ చేయలేకపోయానని, ఇకపై నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. తనకు అత్యంత ఆప్తులైన బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సూచనలనే శిరోధార్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, గోగినేని వెంకటేశ్వర్లు (జివి), రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, టంగుటూరు మండల వైసిపి అధ్యక్షులు సూదనగుంట శ్రీహరిరావు, ఏఎంసీ మాజీ వైస్ ఛైర్మన్ చింతపల్లి హరిబాబు, సీనియర్ నాయకులు సూదనగుంట నారాయణ, బీసీడి ఉదయకుమార్ పాల్గొన్నారు.